# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 39 | ఆదివారం 09-02-2025 | పేజీలు : 12 | వెల-6






## మహారాష్ట్రాలో పవన్
# ఢిల్లీలో చంద్రబాబు

**మహారాష్ట్ర ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం**
**అక్కడ మహాయుతి కూటమి విజయం**
**తాజాగా ఢిల్లీలో సీఎం చంద్రబాబు**
**కాషాయం పార్టీ తరపున క్యాంపెయిన్**
**ఇప్పుడు దేశ రాజధానిలో ప్రభుత్వ ఏర్పాటు**
**దిశగా దూసుకెళుతున్న బీజేపీ**
**దీంతో కూటమి నేతల హవా ఉత్తరాదిలో**
**కూడా పని చేసిందంటున్న రాజకీయ విశ్లేషకులు**

పల్లె వెలుగు చీఫ్ బ్యూరో

ఉత్తరాదిలో ఏపీ కూటమి నేతల హవా కొనసాగుతోంది. మొన్న మహారాష్ట్రలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేయగా, అక్కడ బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. నిన్న ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరపున ప్రచారం చేయగా... ఇప్పుడు బీజేపీ భారీ ఆధిక్యంతో ప్రభుత్వం ఏర్పాటు దిశగా దూసుకెళుతోంది. దీంతో మన నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా గతంలో జనసేనాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా లాతూర్, షోలాపూర్, పుణే, డెగ్లూర్, బల్లార్ పూర్ లలో ప్రచారం చేశారు. ఆయన క్యాంపెయిన్ నిర్వహించిన నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి విజయఢంకా మోగించింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున సీఎం చంద్రబాబు ప్రచారం చేశారు. ప్రధానంగా తెలుగు వాళ్లు ప్రభావితం చేసే నియోజకవర్గాలలో ఆయన పర్యటించారు. చంద్రబాబు క్యాంపెయిన్ చేసిన సహద్ర, షాదారా, సంగం విహార్, విశ్వాస్ నగర్ వంటి ప్రాంతాల్లో కాషాయ పార్టీ లీడింగ్‌లో కొనసాగుతోంది. కాగా, ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో బంపర్ మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.



# మా పైసలు ఎప్పుడిస్తరు?

## ఇప్పటి వరకు 8 సార్లు లెటర్లు రాసినం

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను
కలిసి గుర్తు చేసిన డిప్యూటీ సీఎం
గతంలో రాసినవి అందించిన
భట్టి విక్రమార్క
ప్రతినిధి బృందంలో ఎంపీలు,
ఆర్థికశాఖ అధికారులు



తెలంగాణకు రావాల్సిన ఆర్థిక వనరులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరారు. ఇవాళ ఢిల్లీలోని సఫ్దర్ జంగ్ రోడ్డులోని అధికారిక నివాసంలో కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు.

# సాగు సంక్షోభం



**తగ్గిన దిగుబడులు.. దిగజారిన ధరలు**
**ఉధృతంగా తెగుళ్లు, పురుగుల దాడి**
**ఆపై అతివృష్టి, అనావృష్టి**
**పధాన పంటలపై తీవ్ర ప్రభావం**
**సగానికి సగం పడిపోయిన ఉత్పత్తి**
**మరోవైపు మార్కెట్లో ధరలు పతనం**
**రైతులకు కోలుకోలేని దెబ్బ**
**రూ.1,200 కోట్లు నష్టపోయిన వైనం**

-మిగతా 2 లో

ఒంగోలు,ఛీఫ్ బ్యూరో నందిపత్రిక

జిల్లాలో సాగు సంక్షోభం నెలకొంది. కీలకమైన జూలై, నవంబరుల్లో అనావృష్టి, డిసెంబరులో ఎన్నడూ లేనంతగా అతివృష్టి పైర్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీని వల్ల ప్రధాన పంటలు సగం విస్తీరా?నికి మించి సాగుకు నోచుకోలేదు. సాగైన పంటలపై కూడా తెగుళ్లు, పురుగుల దాడి పెరిగింది. ఒక్క పొగాకు మినహా ఇతర పంటలు సాధారణ విస్తీర?ంలో సాగైన దాఖలాలు లేవు. పొగాకు మార్కెట్‌కు మరికొంత సమయం ఉండగా ఇతర పంట ఉత్పత్తులు ఇళ్లకు చేరుతున్నాయి. అలా ప్రస్తుతం ఇళ్లకు చేరుకున్న, మరికొద్దిరోజుల్లో చేరే అవకాశం ఉన్న కంది, పత్తి, వరి, శనగ, మినుము, అలసంద, మిర్చి ఇలా ఏ పంట పరిస్థితి చూసినా వాటి ద్వారా రావాల్సిన రాబడిని రైతులు కోల్పోక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. పలు పంటలు సాగు చేసిన వారు పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేదని వాపోతున్నారు.

**గత ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీల హవా**

**ఈసారి ఎన్నికల్లో బీసీ చైతన్యంపై ఆసక్తి**

**కలిసిరానున్న బీసీ రిజర్వేషన్లు**

**జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో 44 మంది బీసీ అభ్యర్థుల గెలుపు**




## స్థానిక ఎన్నికలపై
# బీసీల నజర్

2లో

కుల గణనలో బీసీ జనాభా లెక్కలు తేలడంతో రిజర్వేషన్ల అమలుపై చర్చ కొనసాగుతోంది. స్థానిక ఎన్నికల్లో బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేయాలని లేదా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ పెరుగుతోంది. రిజర్వేషన్ల ప్రక్రియ ఏలా ఉన్నా బీసీల్లో చైతన్యం, ఎన్నికల్లో పట్టు సాధించాలనే ద ృష్టి మాత్రం మొదలైంది. 2019లో జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లోనూ బీసీలు పోటీపడి ఉన్నత సామాజిక వర్గాల పెద్దలపై గెలుపొందారు. ఈక్రమంలో ప్రస్తుతం సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎన్నికల ఏర్పాట్లు అధికార యంత్రాంగం చేస్తుండడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీసీ నాయకులు రాబోయే రిజర్వేషన్లను అందిపుచ్చుకోవడంతో పాటు జనరల్ స్థానాల్లోనూ సత్తా చాటాలని భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల కోటాను చట్టబద్ధంగా పెంచేందుకు చిక్కుముడులు ఉండడంతో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈసారి బీసీలకు ఎక్కువ అవకాశాలు ఉంటాయనే ఆశలు మాత్రం పెరిగాయి.

## ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో**
**బీజేపీ జయభేరి**
**ఆప్ ను చిత్తు చేసి ఢిల్లీ పీఠం**
**చేజిక్కించుకున్న కాషాయ దళం**
**విజయోత్సవ సభకు హాజరైన**
**ప్రధాని మోదీ**
**ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు**
**నిలిచారని వెల్లడి**
**అవినీతిపై పోరాడతామన్న వారే**
**అవినీతిలో కూరుకుపోయారని**
**విమర్శలు**

వివరాలు 2లో




# ఢిల్లీ కొత్త సీఎం ఎవరు?...

**ఢిల్లీలో ఘన విజయం**
**దిశగా బీజేపీ**
**సీఎం ఎవరనే దానిపై**
**10 రోజుల్లో నిర్ణయం**
**తీసుకుంటామన్న రాష్ట్ర**
**ఇన్చార్జ్ బైజయంత్**
**గెలిచిన వారిలో**
**ఎవరైనా సీఎం**
**కావచ్చని వ్యాఖ్య**

2 లో




# అమ్మో.. అమెరికానా ?



2 లో

**గుబులు రేపుతున్న ట్రంప్ నిర?యం**
**అక్కడ చదువుతున్న.. ఉద్యోగాలు చేస్తున్న**
**జిల్లావాసుల కుటుంబీకుల్లో ఆందోళనలు**
**గల్ఫ్ దేశాలపట్ల పెరుగుతున్న విముఖత**
**ఏజెంట్లు, దళారుల చేతుల్లో మోసాలు**
**ఉపాధి అవకాశాల పేరిట విజిటింగ్ వీసాలు**
**అక్కడకు వెళ్లి ఇరుక్కుపోతున్న బాధితులు**

# సాగు సంక్షోభం

**మిర్చిని ముంచిన తెగుళ్లు** జిల్లాలో ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో కలిపి 66వేల ఎకరాలలో మిర్చి సాగైంది. ఎకరాకు సగటున రూ.2లక్షల వరకు సాగుదారులు ఖర్చు చేశారు. సీజన్ బాగుంటే కనీసం 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. గతంలో లభించిన ధరలను పరిశీలిస్తే సగటున క్వింటాకు రూ.15వేల వరకూ ఉంది. ఆ ప్రకారం ఎకరాకు మూడు లక్షల రాబడి వచ్చి ఖర్చులు పోను నికరంగా లక్ష మిగులుతుంది. అలాంటిది ఈ ఏడాది మిర్చిపై తెగుళ్లు, పురుగులు తీవ్రంగా దాడి చేశాయి. ఆకుముడత, నల్లిపురుగుతో మొక్కలు గిడసబారాయి. రైతులు చెప్తున్న ప్రకారం ఈ ఏడాది ఎకరాకు 10 క్వింటాళ్లు మించి దిగుబడి వచ్చే అవకాశం లేదు. ధర కూడా క్వింటా రూ.10వేలు మించి లేదు. ఆ ప్రకారం ఎకరాకు రూ.లక్ష పెట్టుబడిని, మరో రూ.లక్ష రాబడిని వెరసి రూ.2లక్షల వంతున రైతులు కోల్పోనున్నారు. అంటే సాగైన 66వేల ఎకరాలకు దాదాపు రూ.66 కోట్లు పెట్టుబడులు, మరో రూ.66కోట్ల మేర రాబడి వెరసి రూ.132 కోట్ల మేర రైతులు కోల్పోయారు.

**శనగకు కలిసిరాని కాలం** రబీలో అధిక విస్తీర?ంలో సాగు చేసే శనగ పంటకూ కూడా ప్రతికూ లత ఎదురైంది. సాధారణంగా 1.20లక్షల ఎకరాలలో ఈ పంట సాగు చేస్తారు. అలాంటిది ఈ ఏడాది వాతావరణం అనుకూలించక పోవ డంతో 55వేల ఎకరాలలో మాత్రమే సాగైంది. అందులోనూ సగానికి సగం దిగుబడులు తగ్గే పరిస్థితి కనిపిస్తోంది. సాధారణంగా ఎకరాకు 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది, క్వింటా రూ.6వేల ప్రకారం చూసినా రూ.45వేల నుంచి రూ.50వేల రాబడి ఉంటుంది. ఖర్చు రూ.20వేలు పోను రూ.25వేల వరకు మిగులుతాయి. అలాంటిది వాతావరణం సరి లేక సాగు జాప్యం కావడంతోపాటు ఎండల తీవ్రత పెరిగింది. ఫలితం గా సగం కూడా దిగుబడులు వచ్చే అవకాశం లేకుండాపోయింది. దాదాపు రూ.125కోట్ల మేర రైతులు నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది.

**పత్తిపై పురుగు దాడి** జిల్లాలో సుమారు 75వేల ఎకరాలలో పత్తి పంట సాగైంది. వర్షాలకు కొంత దెబ్బతినింది. గులాబి రంగు పురుగు ధాటికి మిగిలిన విస్తీర?ంలోనూ దిగుబడులు తగ్గిపోయాయి. ఎకరాకు సగటున రూ.50వేల వరకు ఖర్చవుతుంది. సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటా రూ10వేల ధర ఉంటే లక్ష రాబడి వచ్చి సగం మిగులుతాయి. అలాంటిది ఈ ఏడాది ఆరు క్వింటాళ్లు మించి దిగుబడి లేకపోగా ధర కూడా క్వింటా రూ.6వేలు మించి లేదు. దీంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేకపోగా ఆ పంట ద్వారా రావాల్సిన సుమారు రూ.300 కోట్ల మేర రైతులు కోల్పోయారు.

**మినుము, అలసంద సాగుదారులకు మిగిలేదేం లేదు** మినుము పంట ప్రధానంగా రబీలో వేస్తారు. అలా ఈ సీజన్‌లో 28వేల ఎకరాలలో సాగైంది. ఎకరాకు సగటున నాలుగు క్వింటాళ్లు దిగుబడి వస్తుంది. క్వింటా రూ.10వేల వరకు ఉంటుంది. అయితే ఈ ఏడాది డిసెంబరులో కురిసిన వర్షం పంటను దెబ్బతీసింది. ఇంచుమించు మొత్తం విస్తీర?ంలో దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. సాధారణంగా ఎకరాకు రూ.40వేలు రాబడి ఉంటే ఖర్చులు రూ.15వేలు పోను రూ.25వేల వరకు మిగులు ఉంటుంది. అయితే పంట మొత్తం పోవడంతో 28వేల ఎకరాలకు రావాల్సిన రూ.110కోట్లకుపైగా రైతులు కోల్పోయారు. కనీసం పెట్టుబడులు కూడా వచ్చిన పరిస్థితి లేదు. ఇటీవల కాలంలో అలసంద సాగు కూడా పెరగ్గా ఆ పంట కూడా దెబ్బతింది. దాదాపు 17వేల ఎకరాలలో ఆ పంట సాగు కాగా అంతా వర్షాలకు దెబ్బతిని దాదాపు రూ.40కోట్ల మేర రైతులు కోల్పోయారు.

**కంది పూర్తిగా పోయింది** రాష్ట్రంలోనే అత్యధికంగా మన జిల్లాలో కంది పంట సాగు చేస్తారు. పూర్తిగా ఖరీఫ్ పంట అయిన కంది సాధారణ విస్తీర?ం సుమారు 2.50లక్షల ఎకరాలు కాగా ఈ ఏడాది లక్షా 75వేల ఎకరాల్లో సాగు చేశారు. బాగా ఎదిగే దశలో నవంబరులో అనావ ృష్టి, పూత, పిందె బాగా ఉండే డిసెంబరులో అతివ ృష్టితో పైరు తీవ్రంగా దెబ్బతినిపోయింది. సాధారణంగా ఎకరాకు ఐదు క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటా రూ.8వేలు ధర ఉన్నా రూ.40వేల రాబడి వస్తుంది. ఖర్చులు రూ.15వేలు పోయినా ఎకరాకు రూ.25వేల వరకు రాబడి ఉంటుంది. అయితే ఈ ఏడాది రెండు, మూడు క్వింటాళ్లు కూడా వచ్చే అవకాశం కనిపించడం లేదు. ధర కూడా క్వింటా రూ.6వేలు మించి లేదు. ఆ రకంగా జిల్లాలోని కంది రైతులు ఎకరాకు సగటున రూ.25వేలు వంతున సుమారు రూ.450 కోట్ల మేర రాబడిని కోల్పోయారు.

**వరిపై ఆసక్తిచూపని రైతులు** జిల్లాలో వరి పంట కూడా ప్రధానమైనదే. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ సాగు చేస్తారు. అలా ఈ ఏడాది సుమారు 54వేల ఎకరాలలో సాగు చేశారు. నిజానికి ఈ పంట దాదాపు లక్ష ఎకరాల్లో సాగుకావాలి. అయితే లాభసాటిగా లేకపోవడంతో రైతులు పెద్దగా ఆసక్తిచూపక విస్తీర?ం తగ్గింది. సాధారణంగా ఎకరాకు సగటున 30 క్వింటాళ్లు దిగుబడి వస్తోంది. క్వింటా రూ.1,600 వరకు ధర ఉంటే రూ.50వేల వరకు వస్తాయి. కానీ చాలాచోట్ల దిగుబడితో 20 క్వింటాళ్లు మించి వచ్చే పరిస్థితి కనిపించకపోతుండగా ధరలు కూడా అంత ఆశాజనకంగా లేవు. అలా దిగుబడి ?తగ్గి, ధరలు లేక దాదాపు రూ.90కోట్లకుపైగా రైతులు కోల్పోయారు. మొక్కజొన్న పంటను కూడా కత్తెర పురుగు కాటేయగా ఇతర పలు రకాల పంటలపైనా పురుగులు, తెగుళ్ల దాడి విపరీతంగా పెరిగి నష్టపోయారు.

# ‘స్థానిక’ ఎన్నికలపై బీసీల నజర్..

**గత ఎన్నికల్లో 80 గ్రామపంచాయతీల్లో బీసీలు..** రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్తగా ఏర్పడిన ఐదు గ్రామ పంచాయతీలతో కలిపి ప్రస్తుతం 260 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా, 252 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 56 స్థానాలు, ఎస్సీలకు 51, ఎస్టీలకు 30, జనరల్ స్థానాలు 115 రిజర్వ్ చేశారు. ఇందులో జనరల్ స్థానాల్లో 24 మంది బీసీలు గెలుపొందారు. 252 స్థానాల్లో బీసీ రిజర్వేషన్లు కలుపుకొని 80 మంది బీసీలు గెలుపొందారు. ప్రస్తుతం జిల్లాలోని 260 గ్రామపంచాయతీల్లో మొదటి విడతలో 137 సర్పంచ్‌లు, 1888 వార్డులు, రెండవ విడతలో 123 సర్పంచ్‌లు, 1080 వార్డులకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఓటరు జాబితాలు, బ్యాలెట్ పేపర్లు, బాక్స్‌లు సిద్ధం చేశారు.

**జడ్పీటీసీ, ఎంపీటీసీల్లోనూ..** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటిలో కూడా జనరల్ స్థానాల్లో బీసీల హవా కొనసాగింది. 12 జడ్పీటీసీ స్థానాల్లో ఆరు జనరల్ స్థానాలు, బీసీలు రెండు, ఎస్సీలు మూడు, ఎస్టీలు ఒకటి రిజర్వ్ చేశారు. ఇందులో జనరల్ స్థానాల్లోనే ముగ్గురు గెలుపొందారు. రిజర్వేషన్‌తో కలిపి ఐదుగురు బీసీలు గెలుపొందారు. 123 ఎంపీటీసీ స్థానాల్లో జనరల్ స్థానాలు 64, బీసీలకు 25, ఎస్టీలకు 6, ఎస్సీలకు 28 స్థానాలు రిజర్వ్ చేశారు. ఇందులో జనరల్ స్థానాల్లో 17 బీసీ అభ్యర్థులు గెలుపొందారు. రిజర్వేషన్‌తో కలుపుకొని 42 ఎంపీటీసీ స్థానాల్లో మెజార్టీగా ఉన్నారు. ఈసారి జడ్పీటీసీ ఎంపీటీసీ స్థానాలు పెరగలేదు. సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అధికార యంత్రాంగం చురుకుగా ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. ఇప్పటికే జడ్పీటీసీ, ఎంపీటీసీ సంబంధించిన ఏర్పాట్లు చేయడంతో పాటు సర్పంచ్ ఎన్నికలకంటే ముందు పరిషత్ ఎన్నికలు వస్తాయని తెలుస్తోంది.

**బీసీ రిజర్వేషన్లతో అవకాశాలు..** బీసీల జనాభా ఎక్కువగా ఉన్నా రాజకీయంగా వెనకబడుతున్న నేపథ్యంలో 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు తొలిసారిగా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చారు. బీసీ రిజర్వేషన్లతో రాజకీయ చైతన్యంగా నాయకుల ఎదుగుదలకు తోడ్పడింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో 20శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించారు. ఆ తరువాత బీసీ సంఘాలు రిజర్వేషన్ల పెంపుకోసం పోరాటాలు చేయడంతో 1993లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బీసీల రిజర్వేషన్ 34 శాతానికి తెచ్చారు. సుప్రీం కోర్టు రిజర్వేషన్లు మొత్తం 50 శాతం దాట కూడదని పరిమితి విధించడంతో 2019లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్లను 22 శాతానికి కుదించి ఎన్నికలు నిర్వహించింది. బీసీలకు అన్యాయం జరిగినా జనరల్ స్థానాల్లో సత్తా చాటారు. ఈక్రమంలో శాసనసభ ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. ఈ మేరకు కులగణన నిర్వహించింది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు లెక్క తేలిపోతే ఎన్నికలు జరుగుతాయని భావిస్తున్నారు.

**బీసీ అభ్యర్థులకు పార్టీల్లో డిమాండ్..** స్థానిక సంస్థల ఎన్నికలు ముందుకు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల్లో బీసీ అభ్యర్థులకు డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. బీసీల్లో వచ్చిన చైతన్యంతో పోటీకి సిద్ధమవుతున్న బీసీ నాయకుల్లో బలమైన అభ్యర్థులను ఎంపిక చేయడానికి అంచనాలు వేస్తున్నారు. రిజర్వ్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లోనూ బీసీ నేతలు టిక్కెట్లు ఆశిస్తున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్‌కు అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారుతుందని భావిస్తున్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఉన్న బీసీ నేతలను జారవిడుచుకోవద్దని చూస్తున్నాయి. 2019 ఎన్నికల్లో జడ్పీటీసీల్లో 12 స్థానాల్లో 11 స్థానాల్లో బీఆర్‌ఎస్ గెలుపొందగా, కాంగ్రెస్ ఒక్క స్థానంతోనే సరిపెట్టుకుంది. 123 ఎంపీటీసీ స్థానాల్లో 71 బీఆర్‌ఎస్, 7 బీజేపీ, కాంగ్రెస్ 18 స్థానాల్లో గెలుపొందగా, 25స్థానాల్లో స్వతంత్రులు గెలుపొందారు.

ఈసారి అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో ఫలితాలు తారుమారు అవుతాయని భావిస్తున్నారు. ఎన్నికల సందడి కూడా మొదలైన నేపథ్యంలో పార్టీలు స్థానిక ఎన్నికల వైపు ద ృష్టి పెట్టాయి.

# మభ్యపెట్టే నేతలకు వాతలు!

## నాడు ఏపీ, నేడు ఢిల్లీ ఫలితాలే నిదర్శనం

## ప్యాలెస్‌లు కట్టుకుని.. ఓడిపోయారు..

## మద్యంలో అవినీతికి పాల్పడితే బాగుపడరు

## ఢిల్లీ, పంజాబ్‌లలోనూ విధ్వంసమే


## ఏపీలో ఐదేళ్లలోనే అదే స్థాయి వైపరీత్యం

అవినీతిపరులైన నాయకులు ఎల్లకాలం ప్రజలను మభ్యపెట్టలేరని... మొన్న ఏపీ, నేడు ఢిల్లీ ఓటర్లు ఈ విషయాన్ని రుజువు చేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏపీ, ఢిల్లీ మధ్య చాలా సారూప్యతలు ఉన్నాయన్నారు. శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడారు. ‘సంక్షేమం పేరిట బటన్ నొక్కి ప్రజలను మోసం చేశారు. దీనిపై ప్రశ్నిస్తే సామాజిక మాధ్యమాల ద్వారా దుమ్మెత్తి పోయడం, వ్యక్తిగత దూషణలు చేయడం, అరెస్టులు చేయడం, గర్వంతో నోటికొచ్చినట్లు మాట్లాడటం చేశారు. ఇలాంటి రాజకీయ కాలుష్యాన్ని ప్రజలు ఎక్కువ కాలం భరించలేక ఓటుతో బుద్ధి చెప్పారు. ఢిల్లీలోనూ అదుతేమైన విద్యా వ్యవస్థను తీసుకొచ్చామని చెబుతూ ఉన్నత విద్యను నాశనం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఊసే మరిచిపోయారు. ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించలేకపోయారు. ఢిల్లీని చెత్త నగరంగా మార్చేశారు. వాయు కాలుష్యానికి చిరునామాగా చేశారు. అందుకే ఢిల్లీ మోడల్ పూర్తిగా విఫల నమూనా అని చెబుతా. పంజాబ్‌లోనూ ఢిల్లీలాంటి పరిస్థితే ఏర్పడింది. ఒకప్పుడు దేశానికి కావాల్సిన సైన్యాన్ని, ఆహారాన్ని సమకూర్చే పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ కేంద్రంగా మారిపోయింది. పంజాబ్ నుంచి రోజూ ఓ రైలు నిండా ప్రజలు క్యాన్సర్ ట్రీట్‌మెంట్ కోసం ఢిల్లీకి వచ్చే పరిస్థితిని అక్కడి పాలకులు తీసుకొచ్చారు. ఢిల్లీ, పంజాబ్‌ల్లో విధ్వంసానికి సమయం పడితే, ఏపీలో ఐదేళ్లలోనే విధ్వంసాన్ని స ృష్టించారు. ఏపీలో నాయకులు గర్వంతో నోటికి వచ్చింది మాట్లాడేవారు. అలాంటి వారి పరిస్థితి ఇప్పుడు ఏమైందో చూస్తున్నాం’ అని పేర్కొన్నారు.

**ప్యాలెస్‌ల్లోకి వెళ్లకుండానే...** ‘మద్యం ద్వారా అవినీతి చేసి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని చూసిన కుటుంబాలేవీ బాగుపడిన దాఖలాల్లేవు. అది పాపిష్టి సొమ్ము. టీడీపీ హయాంలో ప్రజల ఆరోగ్యం దెబ్బతినకూడదని ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కాహాల్ ఇచ్చే వాళ్లం. కానీ వైసీపీ హయాంలో డబ్బుల కోసం రా లిక్కర్ అమ్మి ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారు. ఢిల్లీలోనూ లిక్కర్ స్కాం చేసిన వాళ్లు ఓటమి పాలయ్యారు. విశాఖ రుషికొండను పవిత్ర ప్రదేశంగా చూస్తారు. దేవతలు ధ్యానం చేసిన అలాంటి ప్రదేశంలో ప్యాలెస్ కట్టుకోవాలన్న ఆలోచన చేసిన నాయకులు, ఢిల్లీలో శీష్‌మహల్ అనే విలాసవంతమైన ప్యాలెస్ కట్టిన నాయకులు ఇప్పుడు ఓటమి పాలయ్యారు. రెండుచోట్లా ఇద్దరు నాయకులు ప్యాలెసల్లోకి పోకుండానే అధికారాన్ని కోల్పోయారు. రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి.. మేం సంక్షేమం ఇచ్చాం, మీరు ఇవ్వలేదని అంటున్నారు. ఓటేసిన పాపానికి కాటేసినవారు, ఇప్పుడు సంక్షేమం పేరుతో గగ్గోలు పెట్టడం దారుణం. అసమర్థులకు ఓటేస్తే విలువైన కాలాన్ని పోగొట్టుకోవడం తప్ప సాధించేది ఏమీ ఉండదు. సంపద స ృష్టించలేని వారు, ఆదాయం పెంచలేని వ్యక్తులు బటన్ నొక్కుడు పేరుతో డబ్బులు పంచడానికి అనర్హులు. ఆదాయం పెంచాలి. ప్రజల జీవన ప్రమాణాలను, తలసరి ఆదాయాన్ని పెంచాలి. అప్పుడు సంక్షేమం ఇవ్వాలి’ అని చంద్రబాబు పేర్కొన్నారు.

**డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివ ృద్ధి** ‘చరిత్రలో ఒకప్పుడు తీసుకున్న నిర?యాల ప్రభావంతో ఇప్పుడు ఎలాంటి ఫలితాలు వచ్చాయి, ఈ రోజు తీసుకున్న నిర?యాల ప్రభావం భవిష్యత్తు ఎలా ఉంటుంది అన్న ఆలోచన చేసినవాడే సరైన నాయకుడు. ఏపీలో 2047కి 42వేల డాలర్ల తలసరి ఆదాయం తీసుకురావాలన్నది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 15్న వ ృద్ధి రేటు ఉండాలి. 2014-19లో వ ృద్ధి రేటు 13.5్న ఉండేది. వైసీపీ హయాంలో 10 శాతానికి పడిపోయింది. దీనివల్ల రాష్ట్రం వెనుకబడిపోయింది. మోదీ నాయకత్వంలో 2047 నాటికి దేశం నంబర్ వన్‌గా నిలుస్తుంది. అప్పటికి ఏపీని నం.1 చేయాలన్నది నా ఆలోచన. రాష్ట్రంలో, దేశంలో ఒకే ప్రభుత్వం ఉంటే డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివ ృద్ధి వేగవంతంగా ఉంటుంది’ అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**జగన్ వ్యాఖ్యలకు కౌంటర్** జగన్ 2.0తో వస్తానన్న వ్యాఖ్యలపై విలేకరుల ప్రశ్నకు చంద్రబాబు స్పందిస్తూ.. గర్వంతో మాట్లాడే వ్యక్తులతో రాజకీయాలు చేయాలంటే బాధవేస్తుందన్నారు. సభలో సీఎంకు ఇచ్చే సమయం తనకు ఇస్తే అసెంబ్లీకి వస్తానన్న జగన్ వ్యాఖ్యలపై విలేకరుల ప్రశ్నకు స్పందించారు. ‘ప్రజలు ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. నేనెలా ఇస్తాను? అలాంటి వితండ వాదనకు ఎవరూ సమాధానం చెప్పలేరు. మనం విలువలు పాటించకుండా విలువల గురించి చెప్పడం హాస్యాస్పదం’ అని అన్నారు.



సుస్థిర ప్రభుత్వాలతో స్థిరమైన వ ృద్ధి
గుజరాత్ దీనికి స్పష్టమైన ఉదాహరణ: చంద్రబాబు

ఒకే పార్టీ, ఒకే నేత ఎక్కువ కాలం అధికారంలో ఉన్న రాష్ట్రాలు అభివ ృద్ధి సాధించాయని చంద్రబాబు అన్నారు. గుజరాత్‌లో ఐదుసార్లు బీజేపీ గెలిచిందని, స్థిరమైన పాలన వల్ల అక్కడ 15రెట్లు జీఎస్‌డీపీ పెరిగిందని, ప్రస్తుత తలసరి ఆదాయం 4,500 డాలర్లని వివరించారు. ఏపీలో 2019లో తాను గెలిచి ఉంటే గుజరాత్‌తో సమానంగా రాష్ట్ర జీఎస్‌డీపీ ఉండేదన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ అని, కొంతమందికి ఇష్టమున్నా లేకున్నా వాస్తవం ఇదేనన్నారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివ ృద్ధి బాగుంటుందనే మోడల్‌ను మోదీ తయారు చేశారని, దాన్ని ఢిల్లీ ప్రజలు నమ్మి ఓటేశారన్నారు. దేశంలో గడిచిన 35ఏళ్ల పాటు జరిగిన అభివ ృద్ధిపై చర్చ జరగాలన్నారు. ‘ఏ రాష్ట్రం.. ఏ సమయంలో, ఎవరి పాలనలో ఉంది. అప్పుడు జరిగిన అభివ ృద్ధిపై చర్చ జరగాలి. నీతి ఆయోగ్ ఈ బాధ్యతను తీసుకోవాలి’ అని కోరారు. ‘దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించి 34ఏళ్లు అయింది. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో అభివ ృద్ధి కొత్త పుంతలు తొక్కింది. వాటిని అందిపుచ్చుకుని మంచి పాలసీలు అమలు చేసిన రాష్ట్రాలు అభివ ృద్ధి బాట పట్టాయి. సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నచోట మరింత అభివ ృద్ధి జరిగింది’ అని తెలిపారు. 1995 నుంచి 2024 వరకు ఏ రాష్ట్రంలో జీఎస్‌డీపీ ఎన్ని రెట్లు పెరిగిందో ఆయన వివరించారు.

# ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ

గతంలో ఎన్నడూ లేనంతగా హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. “ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ” అంటూ ప్రసంగించారు. ఈ సందరరేగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల్లో వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టడమే కాంగ్రెస్ పని అని మండిపడ్డారు.

# ఢిల్లీ కొత్త సీఎం ఎవరు?...

ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సత్తా చాటుతోంది. ఘన విజయం దిశగా దూసుకోపోతోంది. ఈ తరుణంతో ఢిల్లీ సీఎం ఎవరనే దానిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ సందరరేగా బీజేపీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ బైజయంత్ పాండా మాట్లాడుతూ... సీఎం ఎవరనే దానిపై 10 రోజుల్లో నిర?యం తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచిన వారిలో ఎవరైనా సీఎం కావచ్చని తెలిపారు. ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలను తాము తీసుకుంటామని... తమ నివేదిక పార్టీ పార్లమెంటరీ బోర్డుకు వెళుతుందని... అక్కడ తుది నిర?యం తీసుకుంటారని చెప్పారు. బీజేపీలో సామాన్యులకు కూడా అవకాశాలు ఉంటాయని... ఇతర పార్టీల్లో అలాంటి అవకాశాలు ఉండవని అన్నారు. మరోవైపు, న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఆప్ అధినేత కేజ్రీవాల్ ను బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ ఓడించారు. కేజ్రీవాల్ ను ఓడించిన వర్మ బీజేపీలో స్టార్ గా అవతరించారు. సీఎం రేసులో ఆయన పేరు ఎక్కువగా వినిపిస్తోంది. గెలిచిన తర్వాత కేంద్ర హోం మంత్రి అమిత్ షాను పర్వేశ్ వర్మ కలిశారు.

# అమ్మో.. అమెరికానా ?

అటు ఉపాధి కోసం.. ఇటు ఉన్నత చదువులు, ఆపై మెరుగైన జీవితం కోసం.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఏటా వందల సంఖ్యలో ఇతర దేశాలకు వలస వెళుతున్నారు. ఇలా వెళ్లిన వారిలో కొద్ది మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యాలను చేరుకుంటున్నారు. ఎక్కువ మంది మోసాలకు గురవుతూ ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర?యంతో విదేశీయానంపై ఆశలు సన్నగిల్లాయి. దీనిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

**ఏజెంట్ చేతిలో మోసపోయా..** యలమంచిలి మండలానికి చెందిన ప్రకాశ్ ఉపాధి కోసం రెండు లక్షలు ఇస్తే మలేషియా పంపుతానని ఓ ఏజెంటు నమ్మబలికాడు. సరేనని సొమ్ము ఇస్తే మలేషియా కాకుండా దుబాయ్‌లో దింపాడు. అక్కడ వీసా ఇబ్బందులతో వారంపాటు నిరరేదించారు. మలేషి యా వెళ్లిన తర్వాత అక్కడే అదే నిర్బంధం. చివరకు ఏదో లా బయటపడి తెలిసిన తెలుగు వాళ్ల సాయంతో రోజుకు ఒక చపాతి తిని గడిపాను. ఏజెంట్ పాస్‌పోర్టు తీసేసుకో వడంతో అక్కడ రాత్రి వేళల్లో కంపోజింగ్ పనిలో మూడు నెలలు పనిచేసి కొంత సొమ్ము కూడగట్టుకుని మళ్లీ పాస్ పోర్టు సంపాదించుకున్నా. ఆరు నెలల తర్వాత గాని ఇంటి కి ఫోన్ చేసుకునే అవకాశం రాలేదు. కంప్యూటర్ నాలెడ్జ్ ఉండటంతో ఇప్పుడు మలేషియాలో జాబ్ చేసుకుంటున్నా. సరైన పత్రాలు లేక వందల మంది ఎయిర్‌పోర్టు నేల మాడుగుల చీకటి గదుల్లో ఖైదీలుగా మగ్గుతూనే ఉన్నారు.

**దుబాయ్‌లో దురరే జీవితం** ‘దుబాయ్‌లో ఎనిమిదేళ్లుగా దురరే జీవితం గడుపుతు న్నా. షార్జా ఎయిర్‌పోర్టులో పని ఇప్పిస్తానని ఏజెంట్ తీసు కు వెళితే అక్కడ మూడేళ్లు పనిచేశా. అక్కడ ఒక పాకి స్తాన్ యువకుడితో పరిచయం ఏర్పడితే.. అతను పెద్ద ఉద్యోగం ఇప్పిస్తానని పాస్‌పోర్ట్ కాజేశాడు. ఐదేళ్లుగా ఓ ప్రైవేటు న్యాయవాది వద్ద పనిచేస్తున్నా. తిండి పెట్టి, ఉండటానికి ఒక గది ఇచ్చాడు. భారతదేశానికి తిరిగి రావాలంటే పాస్‌పోర్టు లేదు. చేతిలో సొమ్ములు లేవు’ అని పోడూరు మండలం కవిటం గ్రామానికి చెందిన నరేంద్ర అనే యువకుడు ఆంధ్రజ్యోతి ప్రతినిధి వద్ద వాపోయాడు.

**గల్ౌ దేశాల్లో ఏం బాగాలేదు** ‘గల్ౌ దేశాల్లో కంపెనీల పరి స్థితి ఏమీ బాలేదు. జీతాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. ఇచ్చేది రూ.20, రూ.30 వేల మించి రావ డం లేదు. పని కూడా ఎక్కువ. నిబంధనలు మరింత కఠినతరం చేశారు. ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు లేదు. అందుకే చాలా మంది యూరప్ దేశాలపై మక్కువ చూపుతున్నారు. అక్కడ నెలకు రూ.70 వేల వరకు వస్తోంది. వాస్తవంగా చూస్తే ఇక్కడ ఉపాధి అవకాశాలు ఇక్కడే బాగున్నాయి. ఎప్పటికప్పుడు స్కిల్స్‌ను అభివ ృద్ధి చేసుకుంటే అక్కడికంటే ఇక్కడే ఎక్కువ సంపాదించవచ్చున’ని తణుకుకు చెందిన ట్రావెల్ ఏజెంట్ బీహెచ్ రామక ృష? చెబుతున్నారు. తణుకు యువకుడు దుబాయ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఏడాదిపాటు అక్కడ ఓ ప్రైవేట్ కంపెనీ లో ఉద్యోగం చేశాడు. తర్వాత కెనడా వెళ్లి 90 శాతం మార్కులతో ఎంఎస్ పూర్తి చేసి ఏడాది గడిచినా.. ఇప్పటికీ ఉద్యోగం రాలేదు. గుంటూరు యువకుడు ఏడాదిన్నరగా కెనడాలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. వీసా గడువు ముగుస్తోంది. పొడిగింపునకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చేసేది లేక ఇండియా వచ్చేస్తున్నాడు. గోదావరి జిల్లాల్లో అమెరికా డ్రీమ్ చాలా మంది కల. మా అబ్బాయిని ఉన్నత చదువుల కోసం అమెరికా పం పించా. చదువు పూర్తి చేసుకుని అక్కడే జాబ్ చేస్తున్నాడు. మా అమ్మాయికి అమెరికా సంబంధం చూసి పెళ్లి చేశా. వారికి పుట్టబోయే బిడ్డకు అమెరికా సిటిజనే అంటూ చాలా కుటుంబాలు గర్వంగా.. గొప్పుగా చెప్పుకోవడం చూ శాం. వీరిని చూసి మిగిలిన వారు.. తమ పిల్లలను అదే బాట పట్టించాలని ఉవ్విళ్లూరిన వారిని చూశాం. అమెరికా కాకపోయినా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రిటన్ వంటి దేశాలకు పంపించిన వారూ మన చుట్టూనే ఉన్నారు. ఇలా ఏలూ రు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ప్రతి ఊరి నుంచి ఒకరో, ఇద్దరో అమెరికాతోపాటు ఇతర దేశాల్లో ఉద్యోగాలు, చదు వుల నిమిత్తం ఉన్నారంటే అతిశయోక్తి కాదు.

**ట్రంప్ రాకతో మారిన పరిస్థితులు** అమెరికా సంయుక్త రాష్ట్రాలను స్వర్గధామంగా భావించే మనవాళ్లు.. అక్కడ ఉపాధి పొందడా నికి ఉవ్రూతలు ఊగుతారు. ఇది మొన్నటి వరకు వున్న పరిస్థితి. ఇప్పుడు పరిస్థితి మారింది. అమెరికా పేరెత్తితే చాలు.. అమ్మో.. అమెరికానా..? అంటూ వెనక డుగు వేస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్య తలు చేపట్టడమే ఇందుకు కారణం. ‘అమెరికానే ఫస్ట్’ అంటూ నినాదంతో గెలి చిన ట్రంప్.. ఉద్యోగాలు చేస్తున్న అక్రమ వలస దారులపై కొరఢా ఝు ళిపించారు. భారతీ యులు వేలల్లో ఉన్నారని ప్రకటించారు. వీరిలో తొలి విడతగా 104 మందిని మనం తిరిగి పంపించారు. మలి విడతల్లో మరింత మంది వచ్చే అవకాశాలు ఉన్నాయి. వీరిలో మన జిల్లావాసులు ఉండే అవకాశాలు ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.

**అమెరికానా.. వద్దులే..** అమెరికా కలలు కల్లలు అవుతుండడం, అక్కడ చదువు కోసం వెళు తున్న వారి సంఖ్య తగ్గుముఖం పడుతోంది. మొన్నటి వరకు చదువుకుంటూ పార్ట్‌టైమ్ ఉద్యో గాలు చేసుకునే, తమ ఖర్చులకు తామే సంపాదించుకునే వారు. ఇక్కడి నుంచి తల్లిదండ్రులు సొమ్ములు పంపించే అవకాశం ఉండేది కాదు. కాని, ఇప్పు దక్కడ అలాంటి పరిస్థితి లేదు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడంతో పాటు చదువుకున్న తర్వా త వెంటనే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు. డాలర్ డ్రీమ్స్ క్రమంగా సన్నగిల్లడంతో ‘అమెరికానా.. వద్దులే’ అనే ధోరణి కనిపి స్తోంది.

ఎలాగైనా విదేశాల్లో చదువుకుని అక్కడే ఉద్యోగాలు చేసి, స్థిరపడాలనుకునే వారు అమె రికా తర్వాత ఆస్ట్రేలియా, కెనడా, బ్రిటన్, స్వీడన్, ఫ్రాన్స్, పోలాండ్ వంటి దేశాలపై మక్కువ చూపేవారు. ఇప్పుడు అక్కడ కూడా ఉద్యోగ అవకాశాలు ఘణనీయంగా తగ్గిపోవడం, వెళ్లిన వారు ఖాళీగా ఉండడంతో వీటిపైనా ఆసక్తి సన్నగిల్లింది. అదేదో మన దేశంలోనే ఉండి ఇక్కడే చదువుకుందామనే వారి సంఖ్య పెరుగుతోంది.

# పెండింగ్ ఉన్న బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్.కి దరఖాస్తు చేసుకోండి.

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పెండింగ్ లో ఉన్న బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్.కి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఎన్.మౌర్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 వ సంవత్సరంలో దరఖాస్తు సమర్పించి ఇప్పటికీ క్రమబద్ధీకరణ కాకుండా పెండింగ్ లో ఉన్న అర్జేదారులకు మార్చి 31 వ తేదీవరకు మరో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే 2020వ సంవత్సరంలో ప్రభుత్వం జారీచేసిన లేఔట్ రేగులరైజేషన్ స్కీం-2020 నందు అనుమతిలేని లేఔట్లు, ప్లాట్లు కమబద్ధీకరించుకోవడానికి మరో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. భవనాలు క్రమబద్ధీకరించుకోవడం వలన ప్రత్యేకంగా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందవలసిన అవసరము లేదని, భవిష్యత్తులో భవన నిర్మాణ ఫీజు లో మినహాయింపు ఉంటుందని, ఆస్తిపన్ను పై ఎటువంటి పెనాల్టీ ఉండదని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. ను 2007 తరువాత తిరిగి అమలులోకి తేవడం.జరిగిందని అన్నారు. లేఔట్ల, ప్లాట్లు క్రమబద్ధీకరించుకోవడం వలన 14శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు మినహాయింపు ఉంటుందని, పీనల్ చార్జీల నుండి మినహాయింపు ఉంటుందని, రోడ్డు మరియు యాజమాన్య హక్కులు ధ్రువీకరించబడతాయని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# దొడ్డనగేరి శివప్ప త్వరగా కోలుకోవాలి

### మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాదిరే భాస్కర్ రెడ్డి



**ఆదోని ప్రతినిధి :జనవరి 08.02.2025,పల్లె వెలుగు** ఆదోని మండలంలోని దొడ్డనగేరి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ,సీనియర్ నాయకుడు శివప్ప త్వరగా కోలుకోవలని మాజీ మార్కెట్ యార్డ్,సీనియర్ నాయకుడు మాదిరే భాస్కర్ రెడ్డి ఆయనను కలిసి పరామర్శించారు. శనివారం ఉదయం బైకు పై అదుపు తప్పి శివప్ప గాయపడినట్టు తమకు తెలిసింది అని భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శివప్పకు ఈ విధంగా జరగడం తమ మనుసును ఎంతో కలిచి వేసింది అని అన్నారు.టీడీపీ పార్టీ కోసం శివప్ప అహర్నిశలు కృషి చేశారు అని,మరల ఆయన త్వరగా కోలుకుని మళ్లీ టీడీపీ కోసం బాగా కష్ట పడి భవిష్యత్ లో శివప్ప కు టీడీపీ లో మంచి పదవీ కూడా ఇవ్వాలని టీడీపీ నాయకత్వ దృష్టి కి తీసుకొని పోయి న్యాయం చేస్తాము అని హామీ ఇచ్చారు...ఇలాంటి వారు పార్టీ లో నియోజకవర్గంలో చాలా మంది ఉన్నారు అని అలాంటి వారి లిస్ట్ కూడా తాను అధిష్టానం దృష్టి కి తీసుకొని పోతాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, రాముడు ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీన్నే దేవరపాడు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం






## గ్రామ సర్పంచ్ మాధవస్వామి

**కర్నూలు పల్లె వెలుగు...** దిన్నే దేవరపాడు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గ్రామ సర్పంచ్ మాధవ స్వామి అన్నారు. కర్నూల్ మెడికల్ కాలేజీ 2%ఖ%24 బ్యాచ్ స్టూడెంట్స్ కి దిన్నదేవరపాడు గ్రామం లోని కుటుంబాలను దత్తత కార్యక్రమానికి ఎంపిక చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామ సర్పంచ్ మాదవ స్వామి అన్నారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీ 2024 బ్యాచ్ విద్యార్థులు కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. మొదటి విడతగా 60 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు కుటుంబాల చొప్పున 180 గృహాలను కేటాయించడం జరిగింది. గ్రామంలో మొత్తం 750 కుటుంబాలను ఈ దత్తత కార్యక్రమంలో తీసుకోవడం జరుగుతుందని తెలిపారని కాలేజీ విద్యార్థులకు గ్రామం తరపున ప్రజల తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కుటుంబాల దత్తత కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పర్ల ఫీల్డ్ సిబ్బంది, గ్రామ ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొంగూరు కండ్రిక సమీపంలో రోడ్డు ప్రమాదం

### ఆవును ఢీకొన్న మహేంద్ర జైలో కారు.



**మర్రిపాడు ఫిబ్రవరి 08 పల్లె వెలుగు :** మర్రిపాడు మండలం పొంగూరు కండ్రిక సమీపంలో నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై కారు ప్రమాదం చోటు చేసుకుంది . కడప నుంచి నెల్లూరుకి వెళ్తున్న స్కార్పియో వాహనం జాతీయ రహదారిపై వేగంగా ప్రయాణిస్తున్న సమయంలో రోడ్డుకి అడ్డుగా ఆవులు రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మహేంద్ర జైలో వాహనం ముందు భాగం దెబ్బతినగా కారులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కారు ప్రమాద వివరాలు తెలియాల్సి ఉంది..

# ఘనంగా వాసపురం వేంకటేశ్వరుడి పూజలు





## గోవింద నామస్మరణతో కుంకుమార్చన నిర్వహించిన అర్చకులు

**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 8 పల్లె వెలుగు...:** నంద్యాల జిల్లా రుద్రవరం మండలం, కొండమాయపల్లి పంచాయతీ వెలగలపల్లి గ్రామ పొలిమేరలో వెలిసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపీశర్మ,శివ స్వామి భక్తుల చేత గోవింద నామస్మరణ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. దేవస్థానం అధ్యక్షులు సింగతల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయమునకు వారం వారం భక్తుల రద్దీ పెరుగుతుందని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లను ఏర్పాటు చేశామని, కుంకుమార్చన కార్యక్రమమునకు అన్ని వసతులు కల్పించామని, దేవస్థానానికి వచ్చిన భక్తులకు మంచినీటి వసతి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, తీర్థ ప్రసాదములు అందరికీ అందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు, కోశాధికారి కానాల నరసింహులు, కమిటీ మెంబర్లు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవోదయ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్.ఐ,ఎమ్మార్వో




**మరిపాడు ఫిబ్రవరి 08 పల్లె వెలుగు :** మర్రిపాడు మండల పరిధిలోని కృషా?పురం జవహర్ నవోదయ విశ్వవిద్యాలయాన్ని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల శ్రీనివాసరావు, తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ పరిశీలించడం జరిగింది. ఈ సందరరేగా వారిరువురూ మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విశ్వవిద్యాలయ ప్రవేశానికి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు మౌలిక వసతులు మరియు పటిష్ట బందోబస్తు కల్పిస్తున్నామని విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా వారి యొక్క పరీక్ష కేంద్రాలలో ప్రశాంతమైన వాతావరణ ం నడుమ పరీక్షలు వ్రాయడం జరిగింది అని వారు ఈ సందరరేగా పేర్కొన్నారు.

# పి ఆర్ పల్లి గ్రామాన్ని సందర్శించిన బుగ్గన అర్జున్ రెడ్డి



**ప్యాపిలి, ఫిబ్రవరి 8.పల్లె వెలుగు. :** మండల పరిధిలోని పి ఆర్ పల్లి గ్రామాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో కాలు ఫ్రాక్చర్ అయిన మాజీ వాలంటీర్ పి. మారుతి ప్రకాశ్ రెడ్డి ని, అలాగే మాజీ డీలర్ పాయసం పూల రంగారెడ్డి ని,అలాగే అనారోగ్యం తో మరణించిన పాయసం పెద్దబాలి రెడ్డి కుటుంబాన్ని, యస్ సి కాలనీ లో అనారోగ్యం తో బాధ పడుతున వైస్సార్సీపీ కార్యకర్త ని పరామర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు స్థానికులు ఆయన దృష్టి కి తెచ్చారు. వేసవికి ముందే నీటి ఎద్దడి తలెత్తి ఇబ్బందులు పడుతున్నామని మహిళలు వాపోయారు. తరువాత అరటి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు .ఈ కార్యక్రమం లో మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు, వైఎస్సార్ సీపీ నాయకులు మండల కన్వీనర్ పొదొడ్డి కృష?మూర్తి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, మెట్టు వేంకటేశ్వర రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి,ప్రేమసాగర్ రెడ్డి, రెడ్డి, బోరెడ్డి రాము, కమతం పుల్లారెడ్డి,శ్యామ్ రెడ్డి, తులసి రెడ్డి, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మానవతాదృక్పదంతో పెద్దనాగేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్న గ్రామస్థులు



**నంద్యాల ప్రతినిధి :-ఫిబ్రవరి 08 పల్లె వెలుగు.** గత 5రోజుల క్రితం నంద్యాల మండలం వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన పెద్ద నాగేశ్వరరావు అనే వ్యక్తి ఆర్థిక కారణాల వల్ల మృతి చెందడం జరిగింది. తీవ్ర ఇబ్బందులలో ఉన్న కుటుంబానికి స్థానిక గ్రామస్తుడు వైఎస్ఆర్సిపి నాయకుడు వెంకటేశ్వరరెడ్డి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. అయితే మృతుని భార్యకు బంధువులు ఎవ్వరు లేరని చిన్న పిల్లలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు మానవతాదృక్పదంతో ముందుకు వచ్చి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మనోహర్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ ట్వీట్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నామని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు, తమ పార్టీకి ఓటు వేసిన ఓటర్లకు రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలిపారు. కాలుష్యం, ద్రవ్యోల్బణం, అవినీతి పైనా... ఢిల్లీ అభివృద్ధి కోసం, ఢిల్లీ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏమాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు గాను భారతీయ జనతా పార్టీ 48 స్థానాల్లో, ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాల్లో విజయం సాధించాయి. కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోయింది. అయితే, తమ ఓటు బ్యాంకు గతంలో కంటే పెరిగిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. 2030లో తాము అధికారంలోకి వస్తామని జైరాం రమేశ్ వంటి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# గోవిందప్పను పరామర్శించిన టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు

**ఆదోని ప్రతినిధి, నంది న్యూస్ :జనవరి 08.02.2025** ఆదోని మండల పరిధిలోని సంతేకుళ్లూర్ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గోవిందప్పను టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు పరామర్శించారు. శనివారం ఉదయం ఇటీవల గ్రామంలో క్రింద పడి కాలు విరిగిపోవడంతో ఈరోజు స్థానిక పుల్లయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఉమాపతి నాయుడు వెంటనే ఆస్పత్రికి వెళ్లి గోపిందప్ప ఆరోగ్య విషయాలను అక్కడ ఉన్న ఆస్పత్రి సిబ్బందిని అడిగి తేసుకున్నారు..ఈ సందరరేగా ఉమాపతి నాయుడు మట్టాడుతూ గోవిందప్పా వెంటనే కోలుకోవాలని ఆయన తెలిపారు...మంచి పేరు ఉన్న నాయకుడు ఆ గ్రామంలో ఏ పని చొప్పిన వెంటనే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే గుణం ఆయనది అని తెలిపారు..ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగన్న,అరేకల్ రామకృష?, రమణ,మండలం టీడీపీ అధ్యక్షుడు బసవరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గోవింద నామ స్మరణ తో మార్మోగిన శ్రీ మద్దులేటయ్య క్షేత్రం



**శ్రీ మద్దులేటీ స్వామి ఆదాయం 5 లక్షల 29 వేల 815 రూపాయలు.**

**బేతంచెర్ల ఫిబ్రవరి 8 పల్లె వెలుగు .** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ఉన్న ప్రముఖ వైష?వ క్షేత్రం, లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దిలేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో వెలసిన శ్రీ మద్దిలేటిస్వామి,మహాలక్ష్మమ్మ అమ్మవార్ల దర్శనంనకు, సుదూర ప్రాంతాలనుండి,భక్తులు తరలి వచ్చారు. భక్తులు శనివారం వేకువ జాము నుండే గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తల నీలాలు వంటి మొక్కులు చెల్లించు కున్నారు. తద్వారా శ్రీ స్వామి వారి సేవాటికెట్లు, లడ్డు ప్రసాదాల విక్రయాలు, రూముల బాడుగలు, తదితర వాటి ద్వారా, ఈ శనివారం 5 లక్షల 29 వేల 815 రూపాయలు ఆదాయం సమకూరిందని, ఉప కమిషనర్ మరియు శ్రీ మద్దులేటీ స్వామి దేవ స్థానం కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు తెలిపారు. భక్తుల రద్దితో దేవస్థానం పరిసర ప్రాంతాలు, గోవింద నామ స్మరణం తో మార్మోగాయి.



# సామాన్యులకు అందుబాటులో ఎస్.ఐ కాసుల శ్రీనివాసరావు

## ఎస్ఐని ఘనంగా సన్మానించిన మెకానిక్ రసూల్



**మర్రిపాడు ఫిబ్రవరి 08 పల్లె వెలుగు** : ఆయన ఒక మండల స్థాయి అధికారి.. ఆయన దగ్గరకు వెళ్లాలంటేనే సామాన్య ప్రజానీకానికి అసాధ్యం అనిపించే అటువంటి రోజులలో ఒక సామాన్య మెకానిక్ తన షాపు ప్రారంభోత్సవానికి ఆహ్వానించగానే తన స్థాయి హోదా రెండు మరిచి ఆ సామాన్య మెకానిక్ ఆహ్వానాన్ని మన్నించి మెకానిక్ యొక్క సంతోషం కోసం షాపు ప్రారంభోత్సవానికి స్వయంగా వెళ్లి సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి నిర్వచనం గా నిలిచారు మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల శ్రీనివాసరావు. మండల పరిధిలోని డిసిపల్లి లో ఓ ఆటో మెకానిక్ షాప్ ని నూతనంగా ప్రారంభిస్తూ రసూల్ అనే మెకానిక్ ఎస్ఐ కాసుల శ్రీనివాసరావును ఆహ్వానించగా ఆహ్వానం మేరకు శనివారం నాడు షాపు వద్దకు వచ్చి రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తాను పిలవంగానే వచ్చిన ఎస్సై శ్రీనివాసరావుకి మెకానిక్ రసూల్ ఘనంగా సన్మానించి సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



# కత్తి శ్రావణిరెడ్డి ఆరోపణలు అవాస్తవం.....

## కోర్టు నిర్ణయాలను తాము శిరసా వహిస్తామని పేర్కొన్న డా. మధుసూధనరావు...

**ఈ స్థలానికి రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదు అన్ని రాజకీయ పార్టీల నాయకులు స్వర్గధామం స్మశాన వాటిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందించారు..డా. మధుసూదన్ రావు**

**నంద్యాల ప్రతినిధి:- ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** శుక్రవారం నంద్యాల పట్టణం సూరజ్ హోటల్ నందు కత్తి శ్రావణిరెడ్డి అనే మహిళ మీడియా సమావేశం నిర్వహించి పట్టణానికి చెందిన ప్రముఖ ఈఎన్టీ వైద్యుడు డా.మధుసూధనరావు తనకు చెందిన స్థలాలన్ని కబ్జాచేశాడని ఆరోపించడం జరిగింది. అలాగే గత ప్రభుత్వంలో ఉన్న రాజకీయనాయకుల అండదండలతో సేవా ముసుగులో కబ్జాలకు పాల్పడుతున్నాడని, బెదిరింపులకు గురిచేస్తున్నాడని కత్తి శ్రావణిరెడ్డి ఆరోపించడం జరిగింది. ఈ మేరకు శనివారం డా. మధుసూధన్రావు మరియు ఆయన కుమారుడు డా. మణిదీప్ కత్తిశ్రావణిరెడ్డి ఆరోపణలు అవాస్తవాలని, ఎటువంటి కబ్జాలకు, దౌర్జన్యాలకు, బెదిరింపులకు గురిచేయలేదని, స్థలవివాధం కోర్టు పరిదిలో ఉందని, ఇప్పటికే జిల్లా కోర్టు డిక్రీ ఇచ్చిందని, ఏవైనా ఆధారాలు ఉంటే కోర్టుకు సమర్పించవచ్చని, కోర్టు తీర్పును తాను శిరసావహిస్తానని డా.మధుసూధనరావు పేర్కొన్నారు.

డా.మధుసూధనరావు మాట్లాడుతూ... గత 34 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలో వైద్యసేవలను అందిస్తున్న తమపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని, రైతునగరం గ్రామంలో 110 సర్వేనెంబర్ 1956వ సంవత్సరం దానవిక్రయం ద్వారా కత్తిపెద్దవీరారెడ్డి మరియు కత్తి చిన్నవీరారెడ్డిలకు చిట్టెపు అంకమ్మ ద్వారా దానవిక్రమం వచ్చిందని డా. మధుసూధనరావు తెలిపారు. అయితే చిట్టెపు అంకమ్మ దత్తపుత్రుడు బాలిరెడ్డికి కత్తిశ్రావణిరెడ్డి అబ్బలకు కోర్టులో వివాధమై 1958వ సంవత్సరంలో జిల్లా కోర్టు డిక్రీ ఇచ్చిందని శ్రావణిరెడ్డి పూర్వికులకు ఎటువంటి హక్కులేదని స్పష్టంగా కోర్టు తెలిపిందన్నారు. కాబట్టిఆస్థలాన్ని అమ్మడానికి వీలులదన్నారు. అటుతరువాత అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి 2008లో 4ఎకరాల 2 సెంట్లు కొనడం జరిగిందని తెలిపారు.



అలాగే రైతు నగరంలో మొత్తం 7ఎకరాల 39 సెంట్లు ఉందన్నారు. కోర్టులో నడుస్తున్న వివాధాన్ని మీడియా ముందుకు వచ్చి తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నంద్యాల ఎమ్మెల్యే మైనారిటీ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి పరుపును కూడా కలిసి స్థల వివాదాన్ని వివరిస్తామన్నారు అలాగే ఆమెపై పరువు నష్టం దావా వేస్తానని పేర్కొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసులు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం.



**కర్నూలు పల్లె వెలుగు** ..అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసులు ఎన్నిక పట్ల ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రధానంగా యువత ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై, అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను ఎండగడుతూ,ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించారని విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో పనిచేసి, అనంతరం ఏఐవైఎఫ్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి తర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా ఎన్నికై,రాష్ట్ర 22వ మహాసభలు ఈనెల 6 నుండి 8 తేదీ వరకు మూడు రోజులపాటు శ్రీకాకుళం జిల్లాలో ఘనంగా జరిగాయి.ఈ మహాసభల్లో ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించాలని ఆయన అన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి..!



**వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద**

**వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు అన్నమయ్య జిల్లా డిఆర్వో హాజరు**

**అక్రమ మైనింగ్ అరికట్టాలని, పీఎంజిఎస్ వై సడలింపు పై సభ తీర్మానం**

**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 : పల్లె వెలుగు** ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా.. అంకిత భావంతో అధికారులు ప్రజాప్రతినిధులు పని చేయాలని జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా డిఆర్వో , జెడ్పి డిప్యూటీ సీఈవో మైథిలీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తి కరమైన కనీస, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ?ంగా పరిశీలించడం జరుగుతోందన్నారు. గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కూడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం





జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు.

సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేనివాటిని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని... పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలన్న లక్ష్యంతో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. సమావేశంలో తొలుత జెడ్పీ చైర్ పర్సన్ జేష్టాడి శారద మాట్లాడుతూ.. వైయస్సార్, అన్నమయ్య జిల్లాల్లోని అన్ని వర్గాలు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామన్నారు. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రతి అంశాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా.. పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు... రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న విత్తనాలు.. బయటి మార్కెట్లో కన్నా.. అధిక రేట్లు ఉన్నాయని.. దీంతో రైతులకు ఆర్థికంగా భారం అవుతోందని.. రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు సభ్యులు సభా పూర్వకంగా తెలిపారు.

పెన్షన్ల తొలగింపు, డిజేబుల్ పెన్షల కోసం నిర్వహించే సదరం టెస్టుల విషయంలో నిజమైన లబ్దిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర?యించిన కనీస మద్దతు ధరకంటే.. బయట దళారులే అధిక ధరను చెల్లించి రైతులకు లాభదాయకంగా ధాన్యాన్ని పొలం వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారని.. ఎంపీ ఆవినాష్ రెడ్డి, పలువురు జెడ్పిటిసి సభ్యులు సభాముఖంగా తెలియజేశారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి... రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధరను పునర్ నిర?యించి.. ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బరు పేర్కొన్నారు. ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను సరిగా చేయడం



లేదంటూ.. రైతుల వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని.. కావాలనే ఇలాంటి తప్పిదాలు చేయడం జరుగుతోందని, తప్పిదాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి సభాముఖంగా తెలియజేశారు. అలాగే.. వీరపునాయుని పల్లె మండలం గంగిరెడ్డి పల్లె గ్రామం ప్రభుత్వ వెబ్ ల్యాండ్ లో చూపడం లేదని రెవెన్యూ రికార్డుల్లో తమ ఊరిని చేర్చాలని జెడ్పిటిసి సభ్యులు కోరారు. అలాగే రైతులకు 9 గంటల పాటు అంతరాయం లేని విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు. అలాగే.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ పథకం (ఇంటింటికీ సోలార్) ను గృహ అవసరాలకు కాకుండా వ్యవసాయానికి కూడా వర్తింపజేయాలని కోరారు. బ్రహ్మంగారి మఠం పిహెచ్ సిలో 24 గంటల పాటు రెండు షిఫ్టుల్లో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని బి.మఠం జెడ్పిటిసి కోరగా.. ఇటీవల గుండెపోటు మరణాలు అధికామవుతున్న నేపత్యంలో జిల్లా కేంద్రానికి 100 కి.మీ. దూరంలో ఉన్న పోరుమామిళ్ల సీహెచ్ సి లో ఒక కార్డియాలజీ వైద్యున్ని ఏర్పాటు చేయాలని పోరుమామిళ్ల జెడ్పిటిసి కోరారు. అంతేకాకుండా అన్ని గ్రామాల్లో ప్రజలకు గుండెపోటుపై అవగాహన కూడా కల్పించాలన్నారు. జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని... వెంటనే ఫిల్ చేసి ఈ విద్య సంవత్సరానికి 1వ తరగతిలో 100% ఉత్తీర?త ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు.

**జెడ్పి సర్వ సభ్య సమావేశ తీర్మానం..!** జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టాలని, పీఎంజిఎస్ వై (ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన) కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా 500 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో చేపట్టే రోడ్ల అనుసంధాన కార్యక్రమాన్ని 200 లకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో కూడా రోడ్లను వేయాలనే రెండు అంశాలకు సంబంధించి.. కోరిన సభ్యుల ప్రతిపాదనల మేరకు ప్రభుత్వానికి నివేదించి చర్యలు తీసుక్కవడం జరుగుతుందని సర్వసభ్య సమావేశం తీర్మానించడం జరిగింది. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.



# వేసవిలో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి, తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేయాలన్నారు. వీటికి సంబంధించి చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలను అందజేసి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను సూచించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాతావరణ శాఖ అంచనాల మేరకు ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ అవకాశం ఉందని, తాగునీటి చెరువులకు అవసరమైన నీటిని ఎప్పటికప్పుడు నింపుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో నీటి ఎద్దడి అనేది ఎక్కడ ఉండకూడదని, కాలువలు కట్టేసే సమయం ఇంకా ఉన్నందున అన్ని ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

# రాష్ట్ర స్థాయి చదరంగం టోర్నమెంట్ కు జిల్లా జట్టు ఎంపిక పోటీలు





## జిల్లాస్థాయి చదరంగం పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ జి.రవికృష?, ఖండే. శ్యాంసుందర్ లాల్..

**నంద్యాల జిల్లా బ్యూరో :-ఫిబ్రవరి 08 పల్లె వెలుగు** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో ఓపెన్ కేటగిరిలో పాల్గొనే బాల,బాలికల నంద్యాల జిల్లా జట్టు క్రీడాకారులను ఎంపిక చేయడం కోసం శనివారం నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ,స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో, ప్రముఖ కీళ్లు ఎముకల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఎస్. రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష?, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్,నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష? సాయి రోహిత్ అతిథులుగా పాల్గొని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో 100 మంది చదరంగం క్రీడాకారులు నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష? మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులు ఏకాగ్రతతో, క్రమశిక్షణ తో నిరంతరం సాధన చేస్తే విజయాలు లభిస్తాయని అన్నారు. కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ మాట్లాడుతూ చదరంగం క్రీడ మెదడు ను పదను పెట్టి బాలల మేధో సంపత్తి పెంచుతుందని అన్నారు. నెరవాటి కృష? సాయి రోహిత్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదరంగం పోటీలను నిర్వహించడానికి భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ నెరవాటి ఆనంద్ గుప్తా, కరస్పాండెంట్ నెరవాటి కృష? సాయి రోహిత్, స్కూల్ ప్రిన్సిపల్ మోమిన్ ఫరయతుల్లా, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు, 33 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వరప్రసాద్, జిల్లా చదరంగం సంఘం కోశాధికారి నాగ శ్రీనిష్ ,నేషనల్ ఆర్బిటర్ సుజాత,సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, కోచ్ లు ఓబులేసు, పుల్లయ్య, సాయి జయంత్ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో జిల్లా స్థాయి పోలీస్ సినర్జీ స్పోర్ట్స్ మీట్ పోటీలు.



**నంద్యాల జిల్లా బ్యూరో ఫిబ్రవరి 08 పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలో నంద్యాల పట్టణంలో నంది బ్యాట్మెంటన్ అకాడమీలో డివిజనల్ లెవెల్ పోలీస్ ఆఫీసర్స్ మరియు పోలీస్ మెన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమం అడిషనల్ సూపరిండెడ్ ఆఫ్ పోలీస్ శ్రీ చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా సూపరిండెడ్ ఆఫ్ పోలీస్ ఆదిరాజ్ సింగ్ రాణా పాల్గొని క్రీడలను విజయవంతం చేయడం జరిగింది ఇందులో ఆఫీసర్స్ టీం 6 పాల్గొనగా మరియు పోలీస్ మెన్ 10 పది టీములు పాల్గొన్నాయి ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ మోహన్ రెడ్డి ఇంతియాజ్ ఈశ్వరయ్య సబ్ ఇన్స్పెక్టర్లు నాగార్జున్ రెడ్డి సుబ్బయ్య సివిల్ మరియు ఏ ఆర్. కానిస్టేబుల్స్ మరియు ఫిజికల్ డైరెక్టర్లు నాగరాజు గోపి నాయకులు భరత్ రెడ్డి ఓబులేసు మాబు భాష నంది అకాడమీ కోచ్ నాగార్జున పాల్గొన్నారు.



# భారీ వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా





**నంద్యాల జిల్లా బ్యూరో ఫిబ్రవరి 08 పల్లె వెలుగు** అధిరాజ్ సింగ్ రాణా, ఐపీఎస్, ఎస్పీ నంద్యాల సబ్ డివిజన్ ఎస్డిపిఓ ఎం. జావలి అలోన్సో, ఐపీఎస్ గారి, మార్గదర్శకత్వంలో భారీ వాహనాల డ్రైవర్లకు విజయ డైరీ ఎదురుగా గల లారీ అసోసియేషన్ ఆఫీసు నందు సుమారు 150 మందిడ్రైవర్లకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైసెన్సులు, ఇన్సూరెన్స్, మరియు పర్మిట్స్ కలిగి ఉండాల్సిన అవసరం పై ప్రత్యేకంగా చర్చించబడింది. డ్రైవర్లకు గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించబడింది, ఎప్పటికైనా ప్రమాదం సంభవించినప్పుడు తక్షణ వైద్యం అందించడం ప్రాణాలను కాపాడుతుందని వివరించబడింది. హిట్-అండ్-రన్ ఘటనలు మరియు మోటార్ వెహికల్స్ ( ఎం.వి) చట్ట ఉల్లంఘనలు పై కఠినమైన శిక్షల గురించి వివరించబడింది. ఈ కార్యక్రమంలో చలాన్ల పెంపు, అలాగే నగరంలో ప్రవేశ మరియు నిష్క్రమణ సమయాల పాటింపు గురించి కూడా చర్చించబడింది, తద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గించవచ్చు. ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లు అనుసరించాల్సిన విధులు, ప్రమాదాన్ని పోలీస్ వారికి తెలియచేయడం మరియు బాధి తులకు సహాయపడటం వంటి అంశాలపై దృష్టి సారించారు.

ఈ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే కాకుండా చట్టపరమైన సమస్యలను నివారించుకోవచ్చు అని వారికి వివరించడం జరిగినది. సీఐ ట్రాఫిక్, నంద్యాల.

# మన భారత 3వ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ వారి సేవలు చిరస్మరణీయం

**పి. మహమ్మద్ రఫి**



**పల్లె వెలుగు ఫిబ్రవరి 08** డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో మన భారత 3వ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు

# త్రీడి ఫార్ములతోనే జీవితంలో విజయం





## -సాంఘిక సంక్షేమ, జాయింట్ డైరెక్టర్ వి.జయ ప్రకాష్

**ఏలూరు: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** సాధించాలనే కోరిక, సంకల్పం, క్రమశిక్షణలతో కూడిన త్రీడి ఫార్ములా పాటిస్తే ఏ విద్యార్థి అయినా జీవితంలో విజయం సాధిస్తారని ఏలూరు జిల్లా సాంఘిక సంక్షేమ, జాయింట్ డైరెక్టర్ వి.జయ ప్రకాష్ అన్నారు. స్థానిక అమీనా పేటలో గల బాలికల వసతిగ ృహ ప్రాంగణంలో ఏ.ఎస్.డబ్ల్యూ ఏలూరు ఏరియాలో గల 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణాతరగతులునిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పుస్తకాలు బాగా చదివినవారు అన్ని పోటీ పరీక్షల్లో సఫలమవుతారని, సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల- ల్లోనూ, పాలిటెక్నిక్ కాలేజీల్లోనూ, ట్రిపుల్ ఐటీ కాలేజీలోమ సీట్లు సాధిస్తారన్నారు. సాంఘిక సంక్షేను కార్యాలయ సూపరింటెండెంట్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ జవాబులు పదే పదే పునశ్చరణ చేయడం ద్వారా ఎక్కువ మార్కులు సాధిస్తారన్నారు. ఏ.ఎస్.డబ్ల్యూ బి.రమేష్ మాట్లాడుతూ ఉన్నత విద్యకు 10వ తరగతే మొదటి మెట్టని, కాఉన్న విద్యార్థులు మంచి మార్కులతో విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో ఈ.ఎం.హెచ్.సి ఏలూరు, 1, డబ్ల్యూ హెచ్ ఓ కొవ్వలి, కూచింపూడి, ఏలూరు బాలికల వసతిగ ృహ విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. వసతిగ ృహ వార్డెన్స్ వి. విజయలక్ష్మి, సత్యనారాయణ, రామారావు, సురేష్, రాజాబాబు, రాధాదేవి, ఆర్.ఎస్ మంగళ వెంకటేశ్వరమ్మ, మెంటార్స్ రాగోలు రామారావు, లక్ష్మణ కుమార్, మురళి, పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 08:-** నంద్యాల స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పక్కన విక్టోరియా రీడింగ్ రూమ్ ఎదురుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు పాల్గొని నూతన షాపింగ్ కాంప్లెప్రవేశ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లెల్ల శ్రీరాములు తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాడని వారు ఈరోజు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకొని దానికి ప్రవేశం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు ఇలాగే అంచలంచలుగా ఎదుగుతూ అందరికీ సహాయ పడాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు ... ఈ కార్యక్రమంలో జిల్లెల్ల మహేంద్ర మరియు వారి కుటుంబ సభ్యులు , టిడిపి నాయకులు పాల్గొన్నారు



# నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార ప్రజా వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్







**నంద్యాల పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 08:-** నంద్యాల ... ప్రజాసమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ప్రజల నుంచి వినతులను స్వీకరించి సానుకూలంగా స్పందించి త్వరి తగతిన వాటి పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజలను గాలికివదిలేసి పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. నంద్యాల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి గత పాలకులను కలిసే పరిస్థితే లేకపోవడంతో దళారులను నమ్మి మోసపోయరన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరి ష్కారం చేస్తూ సంక్షేమ రాజ్యం నిర్మిస్తున్నామన్నారునంద్యాలలో తానే స్వయంగా ప్రతి శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గ్రీవెన్స్ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా విని అక్కడికక్కడే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమ స్యలకు (పింఛన్లు , ఇంటి స్థలాలు , రేషన్ కార్డులు) లకు సంబంధించిన వినతులను స్వీకరించి వాటిని తానే స్వయంగా నమోదు చేసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



# హెూలీ క్రాస్ సెంటినరీ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్





**హెూలీ క్రాస్ సెంటినరీ చర్చి ప్రారంభోత్సవ**

**ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద చర్చి మన నంద్యాలలో**

ప్రతినిధి ఫిబ్రవరి 08:- నంద్యాల పట్టణంలో హెూలీ క్రాస్ సెంటినరీ చర్చి ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మికంగా, ఘనంగా జరిగాయి. ఈ ప్రత్యేక వేడుకకు రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరుక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరవ్వడంతో ఆరు జిల్లాల బిషప్ లు చర్చి పాస్టర్లు క్రిస్టియన్స్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ చర్చి కేవలం గోడలు, ఇటుకల సముదాయం కాదు%ఔా% ఇది విశ్వాసానికి ప్రతీక, ప్రార్థనలకు పవిత్ర ఆలయం, శాంతి స్థూపమని అన్నారు. నంద్యాల క్రిస్టియన్ సోదరులందరూ సంతోషంగా, అభివృద్ధి చెందాలి మీకు ఏ అవసరం వచ్చినా, మీరు ఒంటరి అని అనుకోకండి నేను ఎప్పుడూ మీతోనే ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. క్రిస్టియన్ సోదరుల సమస్యలు నా సమస్యలు%ఔా% మీ సంతోషమే నా సంతోషం! ప్రభుత్వం తరపున క్రిస్టియన్ సోదరుల అభివృద్ధికి ఎల్లప్పుడూ పూర్తి మద్దతు అందిస్తాం. మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాల విషయంలో క్రైస్తవ సమాజానికి మరింత అండగా ఉండే విధంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు . ఈ చర్చి కేవలం ప్రార్థనలకు మాత్రమే కాదు, భవిష్యత్తులో క్రిస్టియన్ యువతకు విద్య, ఉపాధి, సంక్షేమం కల్పించే కేంద్రంగా మారేలా మేము తోడుగా ఉంటామని తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ చర్చి నంద్యాల క్రైస్తవ సమాజానికి ఆశా జ్యోతిగా మారుతుందని వ్యాఖ్యానించారు . ఈ ప్రత్యేక సందరేలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, దైవ సేవలు నిర్వహించగా, సంగీతం, ప్రార్థనలు ఆ ప్రాంతాన్ని భక్తిమయంగా మార్చాయి.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్ , 33 వ వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ , జార్జ్ , శరత్ , ప్రేమానంద్ , 15వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ , టిడిపి నాయకులు ప్రభాకర్ , విజయానంద్ , కుంద ప్రసాద్ , నూనెపల్లి తిమ్మయ్య , చర్చి సెక్రెటరీ ప్రభుదాస్ , చర్చి ట్రెజరర్ స్టీఫెన్ , కమిటీ సభ్యులు వద్దే సురేష్ పాల్ మరియు సంఘ పెద్దలు పాస్టర్ జోసఫ్ రెవరెండ్ బిషప్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు



## మంత్రి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ..



మర్రిపాడు ఫిబ్రవరి 08 పల్లె వెలుగు : మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్పూర్ పంచాయతీకి చెందిన కొండ్రెడ్డి రమణమ్మ గత కొద్ది రోజుల క్రితం విపరీతమైన మోకాళ్ళ నొప్పి తో ఇబ్బంది పడుతూ ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆశ్రయించిన వారికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో ఆయన చేతుల మీదుగా ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నాడు 1,62,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమె భర్త కొండ్రెడ్డి ఓబుల్ రెడ్డికి అందజేయడం జరిగింది. తమ ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ 1,62,000 రూపాయలు చెక్కు ని తమకు లబ్ది పొందే విధంగా సహకరించిన దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రమణారెడ్డికి, మండల టీడీపీ నాయకులకు మరియు గ్రామ టిడిపి నాయకులకు అన్నవరపు నారాయణరెడ్డి, అన్నవరపు శ్రీకాంత్ రెడ్డి లకు రుణపడి ఉంటామని ఆ కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఢిల్లి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బీజేపి విజయ కేతనం.



బేతంచెర్ల ఫిబ్రవరి 8 పల్లె వెలుగు సాదారణ ఎన్నికలలో భాగంగా ఢిల్లి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి.మొత్తం ఢిల్లీ అసెంబ్లీ సీట్లు 70.ఇందులో సుమారు 48 అసెంబ్లీ స్థానాలను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాలలో గెలుపొందిందికాంగ్రెస్ పార్టీ ఒక సీటు కూడా సాధించ లేకపోయింది .బీజేపి అధికారం ఏర్పాటుకు మెజార్టీ సీట్లు సాధించింది. ఈ బీజేపి గెలుపు పై నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణంలో బీజేపి శ్రేణులుపాత బస్ స్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల బీజేపి యువ మోర్చా అధ్యక్షులు ధర్మారెడ్డి, మండల అధ్యక్షులు ఆంజనేయులు, బుగ్గన విశ్వ నాద రెడ్డి,నాగమోహన్ రెడ్డి, రవి, బాలరాజు, శ్రీకంటి మధు, పి. మధు, రామ్మోహన్, మణికంఠ, హరి కృష?, మండల బీజేపి కార్యకర్తలు, జన సైనికులు పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకున్నారు.



# భారీ వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన





## ట్రాఫిక్ విభాగం ప్రత్యేక కార్యక్రమం

పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 08 శ్రీ అధిరాజ్ సింగ్ రాణా, ఐపీఎస్, ఎస్పీ నంద్యాల సబ్ డివిజన్ %ూణూూ% శ్రీ ఎం. జావళి అలోాన్సో, ఐపీఎస్ , మార్గదర్శకత్వంలో భారీ వాహనాల డ్రైవర్లకు విజయ డైరీ ఎదురుగా గల లారీ అసోసియేషన్ ఆఫీసు నందు సుమారు 150 మంది డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమ నిబం ధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైసెన్స్లు, ఇన్సూరెన్స్, మరియు పర్మిట్స్ కలిగి ఉండాల్సిన అవసరం పై ప్రత్యేకంగా చర్చించబడింది. డ్రైవర్లకు గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించబడింది, ఎప్పటికైనా ప్రమాదం సంభవించినప్పుడు తక్షణ వైద్యం అందించడం ప్రాణాలను కాపాడుతుందని వివరించబడింది. హిట్-అండ్-రన్ ఘటనలు మరియు మోటార్ వెహికల్స్ ) చట్ట ఉల్లంఘనలు పై కఠినమైన శిక్షల గురించి వివరించబడింది. ఈ కార్యక్రమంలో చలాన్ల పెంపు, అలాగే నగరంలో ప్రవేశ మరియు నిష్క్రమణ సమ యాల పాటింపు గురించి కూడా చర్చించబడింది, తద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గించవచ్చు. ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లు అనుసరించాల్సిన విధులు, ప్రమాదాన్ని పోలీస్ వారి తెలియచేయడం మరియు బాధితులకు సహాయపడటం వంటి అంశాలపై దృష్టి సారించారు.

ఈ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే కాకుండా చట్టపరమైన సమస్యలను నివారించుకోవచ్చు అని వారికి వివరించడం జరిగినది.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం.

### ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

నందికొట్కూరు ఫిబ్రవరి 8 పల్లె వెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేసే దిశగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో పబ్లిక్ గ్రీవెన్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలు విన్నవించడానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వారి నుంచి వచ్చిన సమస్యల ను సావధానంగా అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లాయర్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, టిడిపి నాయకులు ఎస్ ఎండి జమీల్, నిమ్మకాయల మోహన్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి,తెలుగు యువత పట్టణ నాయకులు ప్రేమ్ కుమార్, మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఢిల్లీ కోటపై బీజేపీ జెండా - సంబరాల్లో బిజెపి శ్రేణులు

**- పాములపాడు లో బాణసంచా పేల్చి, సంబరాలు**



పాములపాడు ఫిబ్రవరి 8 పల్లె వెలుగు: నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పాములపాడులో ఢిల్లీలో బిజెపి గెలవడంతో బాణసంచాలు పేల్చి, స్వీట్ పంచి ఆనందోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందరరేగా బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి నాయకులు దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు కు అభినందనలు తెలుపుతున్నాము. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై బీజేపీ జెండా ఎగిరింది. ఆమ్ఆద్మీ పార్టీ పాలనకు పుల్స్టాప్ పడింది. పలువురు ఆప్ అగ్ర నేతలు ఓటమిపాలయ్యారు. కాంగ్రెస్ ఖాతా తెరవలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తెలుగు మురళి, రామకృష?, హేమచంద్ర, విజయభాస్కర్, చంద్రారెడ్డి, గోపాలకృష?య్య, ఆవులయ్య, రమేష్ పాల్గొన్నారు.



## మాదిగ ప్రజల ప్రతి ఇంట్లో డప్పులు ఉండేలా చూస్తాం.

### పగడం నాగరాజు మాదిగ.

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు.



నందికొట్కూరు ఫిబ్రవరి 8 పల్లె వెలుగు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష? మాదిగ ఆదేశాల మేరకు గ్రామాల్లో నివసించే మాదిగ ప్రజల ప్రతి ఇంటిలో డప్పు వాయిద్యాన్ని కలిగి ఉండేలా చూస్తామని నందికొట్కూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పగడం నాగరాజు మాదిగ తెలిపారు. శనివారం పత్రికా ప్రకటనలో వారు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో నిర్వహించ తలపెట్టిన లక్ష డబ్బులు వేల గొంతుకల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పై మొదలుపెట్టిన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో తమ నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష? మాదిగ వాయిదా వేసిన విషయాన్ని మాదిగ ప్రజలందరూ గమనించాలన్నారు. భవిష్యత్ కార్యాచరణ పై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీమంద కృష? మాదిగ పర్యటన ఉంటుందని, గ్రామాలలోని మాదిగ పల్లెలో ఎమ్మార్పీఎస్ నియోజవర్గ సమన్వయకర్త కె.వి.రమణ మాదిగ, సీనియర్ జిల్లా నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ్ రాజుల మాదిగ నాయకత్వంలో చైతన్య కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు.

# ఢిల్లీలో బిజెపి విజయంపై హర్షం

కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు: ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడంతో, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని వాజ్పేయి కూడలిలో శనివారం బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందరరేగా వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీని బిజెపి ఎన్నికల్లో కైవసం చేసుకొందని హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సుపరిపాలన చూసి, ఢిల్లీ వాసులు బిజెపికి పట్టం కట్టారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగారెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు పవన్ కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, మునగ సతీష్, లలితా బాయ్, హరి నారాయణ, లక్ష్మణ్ రావు, ఓబులేసు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## చుంచులూరు పంచాయతీ లో ట్రాన్స్ ఫార్మర్ దొంగల ముఠా హల్ చల్

మర్రిపాడు ఫిబ్రవరి 08 పల్లె వెలుగు : చుంచులూరు పంచాయతీ లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దొంగల ముఠా హల్ చల్ చేశారు. చుంచులూరు,రాజుపాలెం గ్రామాల లోని పొలాలలో గల పలు ట్రాన్సార్మర్ లను పగలగొట్టి వాటి లోపల ఉండే విలువైన వస్తువులను దోచుకుపోయారు. దీంతో ఆయా గ్రామాల లోని రైతులు పైర్లు ఎండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు







**హైదరాబాద్ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** హైదరాబాద్ జూబ్లీహిల్స్ జే ఆర్ సి కన్వెన్షన్ హాల్ లో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామక ృషా?రెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి %ం% ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి సుమల దంపతుల కుమార్తె సుమేఘరెడ్డి ల వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేలు మంత్రులు అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి కి శుభాకాంక్షలు..

### ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు ..** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు... కేంద్ర బడ్జెట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఎం.పి, ఎన్నికల్లో గెలుపొందిన బిజెపికి ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు...ఆప్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిందన్న ఆయన, మోడీ తోనే ఢిల్లీ అభివ ృద్ధి సాధ్యమవుతుందని భాజపాకు పట్టం కట్టారని తెలిపారు..

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

### -ఎస్ఐ కేశవ




**కొత్తపల్లి:** ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండ రోడ్లపై తిరుగుతున్న వాహదారులకు జరిమాన విధించామని ఎస్ఐ ఎం. కేశవ సూచించారు. శనివారం మండల పరిధిలోని దుద్యాల, స్థానిక అంబేద్కర్ సర్కిల్లలో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు. అదేవిధంగా రోడ్డుపై తిరిగేటప్పుడు సరైన ధ ృవపత్రాలు తమతోపాటు ఉంచుకోవాలని, వాహనం నడిపేటప్పుడు కాకీ చొక్కవేసుకోవాలని సూచించారు. అదేవిధంగా లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉంచుకోవాలని, ద్విచక్రవాహనదారులు లైసెన్స్, హెల్మెట్ ధరించడం, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని చెప్పారు. అలా ట్రాఫిక్ నియమాలు పాటించని 12 మంది వాహనదారులకు రూ.1620 జరిమానా విధించి వసూలు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రోడ్డుపై నెంబర్ ప్లేట్లేకుండా వాహనాలు నడిపితే సీజ్చేస్తామని హెచ్చరించారు.



## మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ కార్పొరేషన్ ఈడీ లోన్‌లపై చర్చ



**పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 08** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని బీసీ కార్పొరేషన్ ఈడీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందరరేగా వారు బీసీ కార్పొరేషన్ ద్వారా విడుదల కాబోతున్న కార్పొరేషన్ లోన్ ల గురించి చర్చించడం జరిగింది . అర్హులైన వారందరికీ కార్పొరేషన్ ద్వారా లోన్ లను అందివ్వాలని మంత్రి ఫరూక్ ఈడీని ఆదేశించారు



## వైద్య శిబిరానికి హాజరు కాని వైద్యాధికారి

### సంచార చికిత్స వైద్య శిబిరంలో రోగులకు ఎమ్ ఎల్ హెచ్ పి అందిస్తున్న వైద్యమే దిక్కు

### ఎమ్ ఎల్ హెచ్ పి వైద్య సేవలు అందిస్తున్న ద ృశ్యం




**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు వైద్య శిబిరాలను నిర్వహిస్తోంది. వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించే వైద్య అధికారి వైద్య శిబిరానికి హాజరు కాలేదు. మండలంలోని ఎల్లావత్తుల గ్రామంలో 104 వాహనం ద్వారా సంచార వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షల నిమిత్తము వచ్చిన గ్రామస్తులకు వైద్యాధికారి లేకపోవడంతో ఎమ్ ఎల్ హెచ్ పి, సిబ్బంది మాత్రమే రోగులకు వైద్య సేవలు అందించారు. వైద్యాధికారితో వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన గ్రామస్తులకు వైద్యాధికారి లేకపోవడంతో ఉన్న సిబ్బందితోనే వైద్యం సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న రోగాలకు సిబ్బంది వైద్య పరీక్షలు అందిస్తారని మరి ఏవైనా పెద్ద రోగాలకు వైద్యాధికారితో చూపించుకోవాలనుకుంటే వైద్యాధికారి రాలేదని గ్రామస్తులు నిరాశతో ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వము ఎంతో లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తలపెట్టిందని అందుకు భిన్నంగా వైద్యాధికారి శిబిరానికి రాకుండా డుమ్మా కొట్టడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. వైద్య శిబిరంలో ఎమ్ ఎల్ హెచ్ పి శాంతి, సూపర్వైజర్ ఝాన్సీ రాణి, 104 డేటా ఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్, ఆశా వర్కర్లు, సిబ్బంది ఉన్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వైద్య శిబిరాలలో వైద్యాధికారులు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మతిభ్రమించి మానసిక రోగులుగా మారిన వైసీపీ నాయకులు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** రాష్ట్రంలో వైసీపీ నాయకులు మానసిక రోగులుగా మారి మతితప్పి ప్రవర్తిస్తున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆళ్లగడ్డ లోని తమ కార్యాలయంలో శనివారం సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మతితప్పిన వైసీపీ నాయకులకు వారి కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తీసుకుని వెళ్లి చికిత్స అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని ఎమ్మెల్యే అఖిలప్రియ సూచించారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ కార్యకర్తలను కూర్చోబెట్టుకొని చాలా విషయాలు చెప్పడంతో వారంతా మతిభ్రమించి ఊర్లలో తిరుగుతున్నారని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమి చేశారని ఆమె ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలల కాలంలో ఎన్నెన్నో అరాచకాలు జరిగాయంటూ జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడే తీరు కూడా భిన్నంగా ఉందని వైసిపి పార్టీ రాష్ట్రంలో ఇంకా బతికే ఉందని ఆయన మాట్లాడడం చూస్తుంటే ఎంతో హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఇప్పుడు వైసీపీ పార్టీ జీవించలేదని ఎవరైనా అంటున్నారా అంటూ? ఎమ్మెల్యే అఖిలప్రియ ప్రశ్నించారు. వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టిడిపి నాయకులు కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టి కేసులలో ఇరికించారో ఆయనకు తెలియదా అంటూ ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ తొమ్మిది నెలల కాలంలో తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యర్థులపై కూడా కేసులు పెట్టి ఎవరిని ఇబ్బందులు పెట్టవద్దని జిల్లా ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. మళ్లీ కొత్తగా 2.ఓ అనే అంశాన్ని మళ్ళీ తెరపైకి తీసుకొని వచ్చారని ఎమ్మెల్యే అఖిలప్రియ విమర్శించారు. 1. ఓ కే దిక్కులేదు ఇక టు పాయింట్ .ఓ ఎక్కడ ఉందంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో ఏమి అభివ ృద్ధి చేయాలన్న ఒక ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో మాత్రమే అది సాధ్యపడుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు.




## నంద్యాలలో ఫిబ్రవరి 20న వక్ఫ్ రక్షణ కోసం భారీ బహిరంగ సభ నేతల సమావేశం




**పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 08:** నిన్న రాత్రి నంద్యాల %ాణా×% పార్టీ కార్యాలయం నందు ఫిబ్రవరి 20వ తేదీ నంద్యాలలో జరిగే వక్ోరక్షణ – సమాజ భద్రత భారీ బహిరంగ సభ గురించి %ాణా×% పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో %ాణా×% నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ వక్ోరక్షణ కోసం అందరూ కదిలి రావాలని ఫిబ్రవరి 20వ తేదీ జరిగే భారీ బహిరంగ సభను నంద్యాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాజీద్ ఖాన్,కోశాధికారి %ఎ%.హనీఫ్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి: మంత్రి ధనసరి అనసూయ సీతక్క

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయం తో పని చేయాలి

### - 10 యేండ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు

### - రైతును రాజు చేయాలన్న లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసింది

### - రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 8 ( పల్లె వెలుగు)** ఈరోజు ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందరరేగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివ ృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో క ృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని

రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి ద ృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందరరేగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్. బానోత్ రవి చందర్ జిల్లా అధికార ప్రతినిధి ముసిని పెల్లి కుమార్ గౌడ్. మరియు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ పాటు జిల్లా ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పల్లె వెలుగు
ఆదివారం 09-02-2025

# ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి

## జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషను వెలువడవడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ను కఠినంగా అమలు చేయాలని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఫిబ్రవరి 6న ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషను నోటిఫికేషను వెలువవడంతో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ మార్చి 8వరకు అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాల్లోను, పబ్లిక్ ప్రదేశాల్లో రాజకీయ నాయకులు ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలు లేకుండా చూడాలని, విగ్రహాలకు ముసుగులు వేసే విధంగా మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో తుపాకుల లైసెన్సులు కలిగిన వ్యక్తుల నుండి ఆయుధాలను డిపాజిట్ అయ్యే విధంగా చూడాలన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూటివ్ చేయాలని, ఇందుకు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రామాల్లో బెల్టు షాపులు లేకుండా చూడాలని, విస్తృతంగా దాడులు నిర్వహించాలని, మద్యంను అక్రమంగా విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాత్రి బీట్లును, పగటి బీట్లును వేయాలని, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను ముందుగా గుర్తించి, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దత్తత గ్రామాల్లో పోలీసు సిబ్బంది వారంలో రెండుసార్లు సందర్శించి, క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించి, ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు అందించాలని పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఎన్నికల కోడ్ ను అమలు చేసేందుకు క్షేత్ర స్థాయిలో సంబంధిత సిఐలు వారి పరిధిలోని పని చేసే ఎస్ఐలకు మార్గదర్శకం చేయాలన్నారు.



ఎన్నికల కోడ్ అమలు తీరును విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘవులు పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

# అల్లర్లకు ,గొడవలకు సృష్టిస్తే కేసు నమోదు చేస్తాం

## -ఎస్ఐ కేశవ



**కొత్తపల్లి: పల్లె వెలుగు** గ్రామాల్లో ప్రజలు అల్లర్లకు , గొడవలు సృష్టిస్తే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ కేశవ హెచ్చరించారు శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై, బాల్యవివాహాలపై, రోడ్డు యాక్సిడెంట్లు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, ఓటీపీ మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు.



# 2 నెలల్లో వంద శాతం మేర 'బీసీ' యూనిట్లు గ్రౌండింగవ్వాలి





## రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8పల్లె వెలుగు** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో రెండునెలల్లో ముగియనుందని, ఆలోగా బీసీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో అందజేస్తున్న స్వయం ఉపాధి పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి, యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. శనివారం తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్ లో జిల్లా బీసీ కార్పొరేషన్, చేనేత, జౌళిశాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీలను ఆర్థికంగా పైచేయి సాధించడానికి సీఎం చంద్రబాబునాయుడు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందుకోసం పాడి, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, మహిళలకు కుట్టుమిషన్లతో పాటు ఈవెంట్ మేనేజ్ మెంట్ నిర్వహణపై ఆర్థిక సాయమందించనున్నట్లు తెలిపారు. జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు కూడా ఆర్థిక సాయమందిస్తున్నామన్నారు. అన్నికుల వృత్తులవారికి ఆర్థిక భరోసా కలిగించేలా యూనిట్లఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేస్తున్నామన్నారు. బీసీ స్వయంఉపాధి యూనిట్ల దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 12వ తేదీ వరకూ పొడిగించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాబోయే రెండు నెలల కాలంలో జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు అన్ని యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకే ప్రాధాన్యమివ్వాలన్నారు. యూనిట్ల ఏర్పాటు ఇబ్బందులు రాకుండా జిల్లా స్థాయి బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో యూనిట్ల నిర్వహణపై మంత్రి ఆరా తీశారు.

**చేనేతకు పెద్దపీట** జిల్లాలో చేనేత వస్త్రాల విక్రయాలకు తీసుకుంటున్న చర్యల గురించి చేనేత, జౌళి శాఖాధికారులను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు చేనేత పరిశ్రమకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వీవర్ శాలలు, టెక్స్ టైల్స్ పార్కులతో చేనేత క్లస్టర్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్నలకు 365 రోజులూ పనికల్పించడమే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ధ్యేయమన్నారు. దీనిలో భాగంగానే చేనేతరంగానికి ఆర్థిక పరిపుష్టి కలిగేలా నిర?యాలు తీసుకుంటున్నారన్నారు. నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. పలు రాయితీలు నేతన్నలకు అందిస్తున్నామన్నారు. ఈ సమీక్షాసమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, చేనేత జౌళి శాఖ ఏడీ పి.వరప్రసాద్, ఆప్కో జిల్లా మార్కెటింగ్ అధికారి కోటేశ్వరరావు, ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడీ వెంకట్రావు, లేపాక్షి మేనేజర్ రవి పాల్గొన్నారు

# సంగమేశ్వరంలో భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలు

## -శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ లలితా సంగమేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు

**కొత్తపల్లి: పల్లె వెలుగు** పవిత్ర పుణ్యక్షేత్రమేన సప్తనది సంగమేశ్వరంలోని ఎగువ పుష్కరఘాట్ వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయంలో భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలను ఆలయం లో నిర్వహించారు. ఆలయంలోని శ్రీ లలితా సంగమేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, పరివార దేవతలు, నవగ్రహములు, సత్యనారాయణ స్వామి వ్రత పీఠలను ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించారు



# ఢిల్లీ లో బీజేపీ గెలుపు పై సిరివెళ్లలో సంబరాలు.



**పల్లె వెలుగు** సిరివెళ్ల లో బీజేపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ మందుల రామకృష? ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.బాణాసంచా పేల్చి, మిఠాయి పంచి తమ అభిమానం చాటుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ నేత రామకృష? మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ అభివృద్ధిని చేసి వికసిత్ భారత నిర్మాణంలో భారత ప్రధాని మోదీ మార్కు గెలుపుకు, కీలక మలుపు అయిందన్నారు. మోదీ ఒక బ్రాండ్ గా మారి ఢిల్లీ ప్రజల మనసులు గెలిచారన్నారు, బీజేపీ గెలుపుకు కృషి చేసిన అందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల అధ్యక్షు విజయ్, బాలమదిరాజు, హర్ష, తేజ,ప్రతాప్,ప్రసాద్ తదితర కార్యకర్తలు మరియు బిజెపి అభిమానులు పాల్గొన్నారు

# వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సలాం గారిని గజమాలతో సన్మానం చేసిన సర్పంచ్ లక్కాకుల చంద్ర





**శిరివెళ్ల :-** నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా రెండవసారి నియమించబడ్డ బసాపురం అబ్దుల్ సలాం గారిని శిరివెళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్కాకుల చంద్ర గజమాలతో సన్మానం చేశారు నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలు వేసి పట్టు శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. సర్పంచ్ లక్కాకుల చంద్ర వార్డు మెంబర్లు ఇతర వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బసాపురం అబ్దుల్ సలాం గారిని సన్మానం చేసిన అనంతరం భారీ కేక్ కట్ చేసి వైసీపీ క్యాడర్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు వైసీపీ సీనియర్ నాయకునిగా గంగుల ప్రధాన అనుచరునిగా ఉన్న అబ్దుల్ సలాం గారికి వరుసగా జిల్లా ఉపాధ్యక్ష పదవి వరించడం హర్షించదగ్గ విషయమని చంద్ర పేర్కొన్నారు. వైసిపి పార్టీకి గంగుల క్యాడర్ కు అందుబాటులో ఉంటానని సన్మానం చేసిన ప్రజా ప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు అబ్దుల్ సలాం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జి సురేష్ రాజు మురళి ప్రభాకర్ తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన గోడ పత్రికలు ఆవిష్కరణ



**మహానంది ఫిబ్రవరి 8పల్లె వెలుగు** మహానందీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 24 వతేదీ సోమవారం నుంచి మార్చి 1 వ తేదీ శనివారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.శనివారం మహానంది దేవస్థానంలోని అలంకార మండపంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తుల చెంత ఆవిష్కరణ గోడపత్రికలు ఉంచి వేదపండితులు రవిశంకర్ అవధాని,అర్చకులు ఈవోచే ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన గోడపత్రికలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ వై.మధు,ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ,ఉప ప్రధానార్చకులు జనార్దన్ శర్మ,ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం శ్రీనివాసులు,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఫారెస్ట్ అధికారులు తునికాకు సేకరణ టెండర్లు పిలవాలి

## లక్షల మంది ఉపాధి కాపాడాలి

## టిపిజిఎస్ జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి



**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** తునికాకు సేకరణకు టెండర్లు పిలవాలని టీపీజీఎస్ జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ.. ప్రతిఏటా డిసెంబర్, జనవరి నుంచే సేకరణ ప్రక్రియకు సంబంధించిన పనులను అటవీశాఖ మొదలు పెట్టేదని, ఈ ఏడాది మాత్రం అ ప్రక్రియ నత్తనడక ను తలపిస్తున్నదన్నారు. టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేసి గిరిజన, గిరిజనేతర పేదలకు ఉపాధి కల్పించాలన్నారు. కొమ్మకొట్టుడు (పూనింగ్) ప్రక్రియను మొదలు పెట్టలేదు. టెండర్లను పూనింగ్ ప్రక్రియలను సకాలంలోచే పట్టకుంటే లక్షలాది మంది పేదల ఉపాధికి గండి పడే అవకాశముందని మండిపడ్డారు. తునికాకు సేకరణ పనుల జాప్యంతో దీనిపై ఆధారపడిన ఆదివాసీలు, గిరిజనులు, గిరిజనేతరులు ఆందోళనలో ఉన్నారని ఆయన తెలిపారు. ఫిబ్రవరి మొదటివారం నడుస్తున్నప్పటికీ, నేటికీ తునికాకు టెండర్లు పూర్తికాలేదు. లక్షలాదిమంది ప్రజల ఉపాధి దెబ్బతినే టట్లున్నది. ఈపాటికే పూసింగ్ పనులు చేపట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో, తునికాకు దొరికే ప్రాంతాల్లో, కార్మికుల ఉపాధి కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెండర్లు నిర్వహించకపోతే, అటవీ శాఖ వారు నేరుగా తునికాకు కొనుగోలు చేయాలని అన్నారు. ఈ రెండిటిలో ఏదో ఒకటి సత్వరమే నిర?యం తీసుకొని పది రోజుల్లో ప్రూనింగ్ పనులు ప్రారంభించాలని కోరారు.

# రామ్ గోపాల్ వర్మకు మరో కేసులో నోటీసులు ఇచ్చిన ఏపీ సీఐడీ



**గుంటూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** 2019లో 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' సినిమా తీసిన వర్మతమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ బండారు వంశీకృష? ఫిర్యాదు కేసు నమోదు చేసిన గుంటూరు సీఐడీ పోలీసులు టాలీవుడ్ వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మను వరుస కేసులు వెంటాడుతున్నాయి. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లను కించపరుస్తూ పెట్టిన పోస్టులకు సంబంధించిన కేసులో నిన్న పోలీసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో వర్మను దాదాపు 9 గంటల పాటు పోలీసులు ప్రశ్నించారు. ఇదే సమయంలో వర్మకు మరో కేసులో ఆంధ్రప్రదేశ్ సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. గుంటూరు సీఐడీ సీఐ తిరుమలరావు నోటీసులు అందజేశారు. ఈ నెల 10 న గుంటూరులోని సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసు వివరాల్లోకి వెళ్తే... 2019లో 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' అనే సినిమాను వర్మ తీశారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా తీశారంటూ గత ఏడాది నవంబర్ 29 న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష? సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు వర్మపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేశారు.

# కొల్లేరు భూ ఆక్రమణలపై కమిషన్ వేసి విచారణ జరిపి ఆక్రమణ దారులను జైల్లో పెట్టండి మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్

**ఏలూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** కొల్లేరు భూ అక్రమణలపై కమిషన్ వేయాలని మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్, తెలిపారు శనివారం ఆయన ఏలూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొల్లేరు భూ ఆక్రమణలు పై కమిషన్ వేసి విచారణ జరిపి, ఆక్రమణదారులను జైల్లో పెట్టండి. జ్వరం తగ్గి, ఆరోగ్యం కుదుటపడిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫిబ్రవరి నెలాఖరులోలోగా కొల్లేరుకు రండి. భూ అక్రమణాలను పరిశీలించండి. ఒకప్పుడు కొల్లేరు భూముల విస్తీర?ం ఎంత? నేడు కొల్లేరు భూముల విస్తీర?ం ఎంత?? ఈ విషయం తేలాలి. చిత్తూరు జిల్లాలో భూ ఆక్రమణలు జరిగాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశించాడు. అలాగే కొల్లేరుపై కూడా కమిషన్ వేయాలని కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్టులో ఒక ముఖ్యమంత్రి 6000 కోట్లు సంపాదించాడని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ అనుకుంటున్నారు. మొన్న ఎప్పుడో నాకు భయం లేదని చంద్రబాబు నాయుడు అన్నట్లు నేను విన్నాను. మీకు నిజంగా భయం లేకపోతే, దమ్ముంటే పోలవరంపై జ్యుడీషియల్ విచారణకు ఆదేశించండి. కాళేశ్వరం కెసిఆర్ కు వరంగా మారింది. పోలవరం వల్ల కొందరు పొలిటిషన్లు బాగుపడ్డారు. కాంట్రాక్టర్లు బాగుపడ్డారేకానీ, ప్రజలకు ఉపయోగం లేదు. రాష్ట్రాన్ని విభజన చేసిందని కాంగ్రెస్ పార్టీని అందరూ తిట్టుతున్నారు. కానీ అసలు విషయం ఏమంటే దళిత విభజన రాష్ట్ర విభజనకు దారితీసింది. 1993లో కాన్సీరామ్ అనే వ్యక్తి ఏపీకి వచ్చాడు. ఎస్సీలను, ఓబీసీలను కలిపేదానికి ప్రయత్నించాడు. కాన్సిరాం రాకతో కొంతమంది టిడిపి నాయకులకు, మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులకు కళ్ళు మండింది. మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టారు. నర్సు ఉద్యోగాలు, క్లార్క్ ఉద్యోగాలు, జూనియర్ ఇంజనీరింగ్ ఉద్యోగాలు కొరకు వర్గీకరణ కావాలంటున్నారు. ముఖ్యమంత్రి పదవుల్లో రావాలి. దేశ సంపదలో వర్గీకరణ కావాలి, సుప్రీంకోర్టు జడ్జిల్లో వర్గీకరణ జరగాలి. అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ రెండు కులాలే పాలిస్తున్నాయి. 50% ఉన్న ఓబీసీలు ఒక్క రోజు కూడా ముఖ్యమంత్రి కాలేకపోయారు. తమిళనాడు రాష్ట్రంలో స్టాలిన్, కరా?టకలో సిద్ధరామయ్య, యూపీలో మూలయం సింగ్ యాదవ్, అఖిలేష్ యాదవ్, బీహార్లో లలూ ప్రసాద్ యాదవ్ లు ముఖ్యమంత్రులయ్యారు. తెలంగాణ, ఏపీలో ఓబీసీ ముఖ్యమంత్రి ఎందుకు కాకూడదు?? దళితుల జోలికి రావొద్దని చంద్రబాబు నాయుడుకు తెలియజేస్తున్నాను. దళితుల ముడ్డిలో వేలెందుకు పెట్టావు?? అని సూటిగా ప్రశ్నిస్తున్నాను. మిశ్రా కమిషన్ వేసి, జిల్లాల్లో తిరుగుతూ, మాల మాదిగలకు తగాదాలు తెలుగుదేశం పార్టీ పెట్టింది.

నేను ఎన్నో జడ్జిమెంట్లు చదివాను. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన పనికిమాలిన జడ్జిమెంట్ ను నేనెప్పుడూ చదవలేదు. క్రిమిలేయర్ గురించి ఒక జడ్జి మాట్లాడారు. జడ్జిల బిడ్డలే జడ్జీలు అవుతున్నారు. క్రిమిలేయర్ అంటే ఇదా?? 33 మంది జడ్జిల్లో 20 మంది బ్రాహ్మణులు ఉన్నారు. సుప్రీంకోర్టు జడ్జిల్లో వర్గీకరణ చేయాలి. దేశ సంపదను అందరూ పంచుకోవాలని ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయం చేసింది. కానీ నేడు దేశ సంపదంతా, మార్వాడీలకు, గుజరాతీలకు, అధానీలకు పోతావుంది. దేశ జనాభాలో 25% ఉన్న ఎస్సీ ఎస్టీలకు, అలాగే ఓబీసీలకు దేశ సంపదలో సమాన వాటా కావాలి. బ్యాంకుల్లో రుణాలు ఇవ్వాలి.

**రాష్ట్ర రాజకీయాలు– జగన్** జగన్ మళ్లీ రాడు రాడు.అని కరాఖండిగా చెబుతున్నాను. వైయస్సార్ సడన్గా చనిపోయాడు. ఆయన కుటుంబ సభ్యులు సోనియా గాంధీ, ముఖేష్ అంబానీ పై నెపం నెట్టారు. సానుభూతి ముఖ్యమంత్రి అయ్యాడు.



ముఖేష్ అంబానీ చెప్పిన వ్యక్తికే రాజ్యసభ సీటు ఇచ్చాడు. జగన్ చెల్లెలు సోనియా గాంధీని కలిసి ఫోటోలు తీయించుకుంటోంది. అబద్ధాలు చెప్పడం మా అన్నకు భలే ఇష్టమంటోంది. భారతదేశంలోనే కాదు, ప్రపంచ రాజకీయ నాయకుల్లో జగన్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. ట్రంప్ కంటే, నాలుగింతలు ఎక్కువ ఆస్తి, డబ్బు జగన్ సంపాదించాడు.

**సూపర్ 6 – బాబు ఫెయిల్** ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు నోరు జారదు. సూపర్ సిక్స్ ఇస్తామన్నాడు. అధికారంలోకి వచ్చాక, అమలు చేయడం నావల్ల కాదని చేతులెత్తేశాడు. ప్రజలు నిరాశతో ఉన్నారు. వర్గీకరణ వల్ల ఆంధ్రాలో నూటికి 90 శాతం ఉన్న మాలలు చంద్రబాబుపై కోపంగా ఉన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ అంటేనే ఛీ... థూ అన్నవాళ్లు ఇప్పుడు ప్రేమగా పలకరిస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారు.

కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రజలు ఉన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ మంచి రోజులు రానున్నాయని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ తెలియజేశారు.

## నంది పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**కొత్తపల్లి:పల్లె వెలుగు** స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఎం కేశవ చేతుల మీదగా శనివారం నంది పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచి చెడులను, అన్యాయాలను నిర్భయంగా ప్రజలకు తెలిసేలా వార్తలు రాయాలన్నారు మంచి మంచి కథనాలు రాస్తూ నంది పత్రిక దినదిన అభివృద్ధి సాధించాలని అన్నారు ప్రలోభాలకు భయపడకుండా సమాజంలో జరిగే ప్రతి సమస్యను ఉన్నది ఉన్నట్టుగా రాస్తూ ప్రజలను మేలుకొల్పే ఏవిధంగా కథనాలను ప్రచురితమయ్యేలా కృషి చేయాలని అన్నారు సమాజ మార్పులో పత్రికల పాత్ర ఎంతో గిలమనారు సమాజంలోని ప్రతి సమస్యను ప్రజలకు తెలిసే విధంగా పనిచేయాలన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి ప్రకారం సోమవారం మీకోసం కార్యక్రమం రద్దు



**ఏలూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి ఆదేశముల ప్రకారం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు మరియు జిల్లాలోని అన్ని డివిజన్ కార్యాలయంలో మండల కార్యాలయంలో మరియు మున్సిపల్ కార్యాలయంలో జరుగు పి జి ఆర్ ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు

## మహాకుంభమేళాకు వెళ్లే నంద్యాల జిల్లా ప్రజలకు ప్రత్యేక రైళ్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల పల్లె వెలుగు ప్రతినిధి )ఫిబ్రవరి 9** మహా కుంభమేళాకు వెళ్ళే నంద్యాల జిల్లా భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని నంద్యాల జిల్లా లోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా మహా కుంభ మేళా కోసం వెళ్ళే భక్తులకు స్పెషల్ రైలు సౌకర్యం దక్షిణ మధ్య రైల్వే కల్పించిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ట్రెయిన్ నెంబర్ 07117/07118 తిరుపతి – దానపూర్ – తిరుపతి రైలు నంద్యాల జిల్లా లోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి 15-02-25(శనివారం) 6:30 కు బయలుదేరి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ కి 16-02-24 ఆదివారం రోజు సాయంత్రం 5:30 గంటలకు చేరుకుంటుందని తదనంతరం మళ్ళీ తిరుగుప్రయానంలో 17-02-25 (సోమవారం) రాత్రి 8:30 గంటలకు ప్రయాగరాజ్ లో బయలు దేరి డోన్ జంక్షన్ కి 19-01-25(బుధవారం) ఉదయం 5:45 గంటలకు చేరుకుంటుందని ఈ రైలు కర్నూలు కాచిగూడ నాగపూర్ మార్గంలో ప్రయాగరాజ్ కు వెళ్తుందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. ఇదే రైలు కర్నూలు మీదుగా వెళ్తుందని కాబట్టి నంద్యాల వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణం చెయ్యవచ్చుననీ ఆమె తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి మహాకుంభ మేళాకు వెళ్లే భక్తులు ఈ రైలును ఉపయోగించు కోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు

## ఆటోడ్రైవరు నిజాయితీకి మెచ్చి అభినందించిన కడప చిన్నచౌక్ పోలీసులు:



**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** కడప సిటీ, చిన్నచౌక్ పరిధిలోని ఎన్జీవో కాలనీకి చెందిన ఒక మహిళ కాలనీలోని మోర్ సూపర్ మార్కెట్ దగ్గర కడప జిల్లా, ఖాజీపేట మండలం, పత్తూరు గ్రామానికి చెందిన మొయిళ్ళకాలువ రవిశంకర్ అను అతని యొక్క ఆటోలో ఎక్కి, ఓంశాంతి నగర్ దగ్గర తన యొక్క హ్యాండ్ బ్యాగ్ ను ఆటోలోనే మరిచిపోయి ఆటో దిగి వెళ్లిపోగా, తర్వాత అది గమనించిన ఆటోడ్రైవరు సదరు మహిళ యొక్క హ్యాండ్ బ్యాగ్ ను చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ నందు అప్పగించగా, సదరు బ్యాగును పరిశీలించగా సదరు బ్యాగు నందు కొంత నగదు, సెల్ ఫోన్ మరియు ఏటీఎం కార్డులు ఉండగా, సదరు బ్యాగును కడప సిటీ, ఎన్జీవో కాలనీకి చెందిన మహిళకు ఆటోడ్రైవరు సమక్షంలో అప్పగించడమైనది. చిన్నచౌక్ ఎస్సై లు రాజరాజేశ్వరరెడ్డి మరియు రవికుమార్ లు సదరు ఆటోడ్రైవరును అభినందించినారు. ఎవరైనా వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తూ ఏవైనా వస్తువులు మరిచిపోయినచో ఆటోడ్రైవరు మొయిళ్ళకాలువ రవిశంకర్ లాగా నిజాయితీగా ఆటోడ్రైవర్లు సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అప్పగించి బాధితులకు చేరవేయాలని చిన్నచౌక్ పోలీసు వారు ఆటోడ్రైవర్లకు సూచించారు.

## అంతరించిపోతున్న నాటకాలను బ్రతికించండి.



**వెలుగోడు ఫిబ్రవరి 08 పల్లె వెలుగు :** పౌరాణిక, సాంఘిక నాటకాలకు గతంలో ఎంతో ప్రాచుర్యం పొందేవి. ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించేవారు. సినిమా రంగ ప్రవేశం వల్ల నాటక రంగానికి ఆదరణ తగ్గిపోయింది. జాతర్లలో, తిరుణాలలో గ్రామీణ స్థాయిలో నాటకాలను ఇంకా ప్రదర్శిస్తూనే ఉన్నారు . నాటక రంగానికి ప్రభుత్వము ప్రోత్సాహం ఇవ్వాల్సి ఆవశ్యకత ఎంతైనా ఉంది. మిడుతూరు మండలంలోని రోళ్ళపాడు గ్రామములో శ్రీ బరక సంజీవరాయ దేవస్థానము నందు 14వ వార్షికోత్సవం సందర్భంగా సత్య హరిచంద్ర వారణాసి ఘట్టం నాటకాన్ని కళాకారులు ఎంతో కళాత్మకంగా ప్రదర్శించారు . దేవస్థానం చైర్మన్ పే రెడ్డి మురళీమోహన్ రెడ్డి కార్యదర్శి వంగాల రామక ృషా?రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హరిశ్చంద్రుడుగా వడ్డే శ్రీనివాసులు , చంద్రమతిగా అపర? , నక్షత్రకునిగా అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన కంచర్ల దానమయ్య , లోహితాసుడుగా పవిత్ర , సంగీతం రామచంద్ర రావు లు ప్రదర్శించి నాటకాన్ని ఎంతో రక్తి కట్టించారు. కళాకారులను గ్రామస్తులు సన్మానించి, అభినందించారు

## ఫిబ్రవరి 10న విజయవాడలో గిరిజన సంఘాల ఆత్మీయ అభినందన సభ



**పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 08:–** అభినందన సభకు ప్రతి ఒక్క గిరిజన సంఘాల నేతలు హాజరుకావాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పిలుపు ఈనెల 10వ తేదీ సోమవారం ఉదయం విజయవాడ మహానగరంలో బందర్ రోడ్డు లో ఉన్న ఆర్ అండ్ బి ల్డింగ్ నందు అన్ని గిరిజన సంఘాల నాయకులు ఈ ఆత్మీయ అభినందన సభకు హాజరుకావాలని మనసూర్తిగా ప్రతి ఒక్క గిరిజన సంఘ నేతలకు ఆహ్వానిస్తున్నాం.... రాయలసీమ ముద్దుబిడ్డ అందరివాడు గిరిజనుల కోసం ఆహర్నిశలు కృషి చేసే గొప్ప మనసున్న వ్యక్తి గౌరవనీయులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ఆదేశాల మేరకు పార్టీలకు సంఘాలకు అతీతంగా ప్రతి ఒక్క గిరిజన సంఘ నాయకుడు పాల్గొని ఆత్మీయ అభినందన సభకు హాజరుకావాలని ఆయన కోరారు అందుకుగాను ప్రతి ఒక్క గిరిజనుడు మన గిరిజన ఆత్మీయ అభినందన సభకు హాజరు కావాలని కోరుచున్నాము..తేదీ. 10,02,2025 ఆదివారం సమయం. ఉదయం 10 గంటలకు స్థలం. బందర్ రోడ్ ఆర్ అండ్ బిల్డింగ్ విజయవాడ అమరావతి.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ కే రాజు నాయక్ ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సెల్ నెంబర్ 9490587090

## రచయిత దేవేంద్ర చారి(డి .సి)ని కలిసినలితిరుపతిలి రచయితలు.

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** తిరుపతి పట్టణం లో జరుగుతున్న 17వ పుస్తక ప్రదర్శనలో కడప ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జ్, రచయిత దేవేంద్రచారి(డి.సి)ని తిరుపతి రచయితలు కలిశారు. ఈ సందర్భంగా రచయితలు యువ శ్రీ మురళి ,పేరూరు బాలసుబ్రమణ్యం వారు రచించిన పుస్తకాలను డి.సి కి అందించారు.



## గుణదల మేరీ మాత ఉత్సవాలు సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు



**విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** రేపటినుండి మూడు రోజులపాటు విజయవాడ నగరంలో అత్యంత వైభవంగా జరగనున్న గుణదల మేరీమాత ఉత్సవాలకు పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్ వి రాజశేఖర బాబు ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గుణదల మేరీ మాత టెంపుల్ మరియు పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలపరంగా మరియు ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 17 మంది డీఎస్పీలు, 44 మంది ఇన్స్పెక్టరలతో కలిపి సుమారు 1050 మంది సిబ్బందితో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈరోజు నగర పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర బాబు ఆదేశాల మేరకు డిసిపి గౌతమి షాలి గుణదల సమీపంలోని బిషప్ గ్రాసిస్ స్కూల్ గ్రౌండ్ క్లాసిక్ స్కూల్ గ్రౌండ్ నందు బందోబస్తు నిమిత్తం వచ్చిన అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి గారు మాట్లాడుతూ...... రేపటినుండి నుంచి నగరంలో గుణదల మేరీమాత ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో అన్ని శాఖలను సమన్వయం చేసుకుని పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈసారి పోలీస్ కమిషనర్ గారు ప్రత్యేకంగా మేరీ మాత టెంపుల్ మరియు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు డ్రోన్లతో ఆధునిక సాంకేతికను ఉపయోగించుకుని పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంతో అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వహించాలని, భక్తుల రద్దీని ద ృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు క్రింది సిబ్బందికి సూచనలిస్తూ విధులు నిర్వహించాలని, ప్రతి ఒక్కరితో నడుచుకుంటూ వారికి ఎలాంటి సౌకర్యం కలుగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి శ్రీ గౌతమి షాలి ఐపీఎస్ గారు, ట్రైనీ ఐపీఎస్ శ్రీ మనిషా గారు, ఏడీసీపీలు ఏసీపీలు ఇన్స్పెక్టర్లు, ఎస్. ఐ. లు మరియు సిబ్బంది పాల్గొన్నారు



## ఆనకట్ట వద్ద ఇద్దరు యువకులు గల్లంతు





**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** వల్లూరు మండలం ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద ఇద్దరు యువకులు గల్లంతు, మ ృతి చెన్నూరులో శివరాం దమ్ బిర్యాని హొటల్ లో పనిచేస్తున్న నేపాలకు చెందిన పదిమంది యువకులు చనిపోయున వారు బిరి(22) బిరేంద్ర (30) గా గుర్తిపు వీరిద్దరూ నేపాల్ కు చెందినవారు కుటుంబ సభ్యులంతా నేపాల్ లో ఉన్నట్లు సమాచారం వీరు బ్రతుకుతెరువు కోసం చెన్నూరు వచ్చి ఉంటున్నారు సీఐ రోషన్ ఆధ్వర్యంలో మ ృతదేహాల కోసం ముమ్మరంగా గాలిస్తున్న పోలీసులు ఫైర్ సిబ్బంది స్థానిక జాలర్లు.. బిరేంద్ర అనే యువకుడి మ ృతదేహం లబ్యం. బినయ్ మ ృతదేహం కోసం గాలింపు.



# ప్రధానిపై నమ్మకంతోనే ఢిల్లీలో బీజేపీకి పట్టం

**ఢిల్లీ ప్రజల ఆకాంక్షలను ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదు**

**సంక్షేమం పేరుతో అవినీతి చేస్తున్నవారిని ప్రజలు తిరస్కరిస్తున్నారు.**

**సమర్థ, సుస్థిర, విజనరీ పాలనతోనే ప్రజల జీవితాల్లో మార్పులు**

**కంటిన్యుటీ ఆఫ్ గవర్నమెంట్‌తో తిరుగులేని విజయాలు%ౌ%ఇది చరిత్ర చెపుతున్న వాస్తవం**

**ఒకే పార్టీ, ఒకే నేత వరుసగా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉత్తమ ఫలితాలు**

**2047 నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం మన ఏపీలోనే**

**విలువలు లేని వారు విలువల గురించి సబబు కాదు**

**ప్రజలిచ్చిన తీర్పును జగన్ గౌరవించడం లేదు...అహంకారంతో వ్యవహరిస్తున్నారు**

**ప్రజల సౌకర్యార్థం తెచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌పైనా నోటికొచ్చిన మాటలు**

**మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయంపై హర్షం వ్యక్తం చేసిన సీఎం**

**అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** ఢిల్లీ ప్రజలు బీజేపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారు. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వానికి, సుస్థిర పాలనకు పట్టం కట్టారు. ఇది దేశ ప్రజలందరి గెలుపు. గత ఐదేళ్లలో ఏపీలో, ఢిల్లీలోని ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌పై కాటేశారు. అభివ ృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉండవల్లి నివాసంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపుపై హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని మోదీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మనదేశం సర్వతోముఖాభివ ృద్ధి చెందుతుందని అన్నారు.

**పీపుల్స్ ఫస్ట్ నినాదానికి ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ** ప్రపంచంలో ఎక్కడికిపోయిన మనది భారతదేశం అంటాము. ఢిల్లీ రాజధాని అని చెబుతాము. ఎవరైనా సరే మంచి భవిష్యత్ , అవకాశాల కోసం రాష్ట్ర రాజధాని , దేశ రాజధానికి వెళ్లాలనుకుంటారు. కానీ వెదర్ పొల్యూషన్ , పొలిటికల్ పొల్యుషన్ కారణంగా ప్రజలు ఢిల్లీకి వెళ్లడం మానేసి ఇతర ప్రాంతాలకు వెళతున్నారు. ఒకప్పుడు ప్రతిరోజూ బీహార్ నుంచి ఢిల్లీకి కార్మికులు వెళ్లేందుకు ట్రైన్ ఉండేది. కొన్నేళ్లుగా వారు ఢిల్లీకి రావడంలేదు. ఒక్కోసారి పరిస్థితులు తారుమారు అవుతాయి అనడానికి ఢిల్లీనే ఉదాహరణ. ప్రపంచంలో ఎక్కడైన పీపుల్స్ ఫస్ట్ నినాదమే పనిచేస్తుందనడానికి ఈ ఢిల్లీ ఎన్నికలే ఉదాహరణ. అభివ ృద్ధి జరిగితే సంపద స ృష్టించవచ్చు. సంపద వస్తే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆ ఆదాయం ఖర్చు పెడితే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చు. తలసరి ఆదాయం పెంచి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచవచ్చు. గుడ్ గవర్నెన్స్, గుడ్ పాలిటిక్స్ ఎంతో ముఖ్యం. మన దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించి 34 సంవత్సరాలు అయింది. అంతకుముందు ఢిల్లీ రాజధానిగా బ్రిటీష్ పాలన అమలయ్యేది. మద్రాసు, కలకత్తా ఇలా ప్రెసిడెన్సీలు ఉండేవి. హైదరాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు ఉండేవి. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. సంస్కరణలకు ముందు మన గ్రోత్ రేటుపై ప్రపంచం ఎగతాళి చేసేది. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. అందరికీ సమాన అవకాశాలు వచ్చాయి. 1995లో మహారాష్ట్ర స్థూల రాష్ట్ర ఉత్పత్తి 55 బిలియన్ యూస్ డాలర్లు.. అది 2024 నాటికి 490 బిలియన్ యూస్ డాలర్లు అయ్యింది. అంటే 9 రెట్లు వ ృద్ధి చెందింది. గుజరాత్ ...24 బిలియన్ యూస్ డాలర్లు కాగా ఇప్పుడు 370 బిలియన్ యూస్ డాలర్లు ...అంటే 15 రెట్లు పెరిగింది. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో 3000 డాలర్ల తలసరి ఆదాయం ఉంది. 1995లో ఆర్థిక సంస్కరణలు రాగానే టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్లాము. జనాభా ,నియంత్రణపైనా ద ృష్టి పెట్టాము. పబ్లిక్ పాలసీలు తెచ్చాము. పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడ్డాము. ఐటీని ప్రమోట్ చేశాము. అదే సమయంలో సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనతో అభివ ృద్ధి చేశాము. సుస్థిర పాలన, సమర్థ నాయకత్వంతోనే గుజరాత్ లో వ ృద్ధి రేటు పెరిగింది. 1995 నుంచి 2024 వరకు సీఎం వివరించిన వివిధ రాష్ట్రాల జీఎస్డీపీ వివరాలు

**దేశానికి సరైన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ** మోదీ నాయకత్వంలో మన దేశం అభివ ృద్ధిలో నెంబర్ వన్ అవుతుంది. కొందరు సంక్షేమం ఇస్తున్నామని మాయమాటలు చెబుతూ అవినీతి చేస్తున్నారు. దీంతో ప్రజలు వారిని తిరస్కరిస్తున్నారు. ప్రశ్నిస్తే ఎదురుదాడు చేయడం, సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా అవమానించడం చేస్తున్నారు. దానికి ఏపీ, ఢిల్లీనే ఉదాహరణ. ఢిల్లీలో సరైన విద్యావకాశాలు లేవు. ఆస్పత్రులు లేవు. మంచినీరు, డ్రైనేజ్ వాటర్ కలిసిపోయే పరిస్థితి. ఢిల్లీ మొత్తం గారేజ్ గా మారింది. యమునా పొల్యూషన్ తో నిండిపోయింది. ప్రపంచంలోనే పొల్యూటెడ్ సిటీ ఢిల్లీ. ఒకప్పుడు దేశానికి సైన్యమంతా పంజాబ్ నుంచే వచ్చేవారు. దేశానికి కావాల్సిన ధాన్యం, గోధుమలు సరఫరా చేసేవారు. ఆ రాష్ట్రంలో ఐదు నదులు ఉన్నాయి. కానీ నేడు పంజాబ్..డ్రగ్స్ మయమైంది. ప్రతిరోజూ పంజాబ్ నుంచి ఢిల్లీకి క్యాన్సర్ చికిత్స కోసం వచ్చే రోగుల కోసం ఒక రైలే వస్తోంది వస్తోంది . 2047 నాటికి రాష్ట్రంలో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉండాలి. 2047 నాటికి రాష్ట్రంలో తలసరి ఆదాయం 42,000 డాలర్లుకు చేరాలి. మంచి నాయకత్వంతో ముందుకెళ్తే 2047 నాటికి మన దేశమే



నంబర్‌వన్ గా నిలుస్తుంది. 2047 నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం ఏపీలోనే ఉండాలన్నది మా లక్ష్యం. అలాగే రాష్ట్రంలో 15 శాతం వ ృద్ధిరేటు రావాలి.

**సంపద స ృష్టించలేనివారికి బటన్ నొక్కే అర్హత లేదు** ఢిల్లీ ప్రజలు కొంత సమయం తీసుకున్నారు కానీ మన ఏపీ ప్రజలు బటన్ నొక్కే కార్యక్రమానికి విసుగొందారు. గత ఐదేళ్లలో పాలకులు చిన్న, పెద్దా లెక్కలేకుండా ఇష్టానుసారంగా మాట్లాడారు. లిక్కర్ లో జోక్యం చేసుకున్న కుటుంబాలు బాగుపడవు. అది పాపిష్టి డబ్బు. పేదవారి ఆరోగ్యాన్ని నాశనం చేసి ఎంజాయ్ చేసే అధికారం పాలకులకు లేదు. లిక్కర్ మాఫియాను నడిపారు. వ్యవస్థలను నాశనం చేశారు. దేవతలు ద్యానం చేసిన రిషికొండ ప్రాంతంలో ప్యాలెస్ కట్టుకున్నారు. ఢిల్లీలోనూ శేషమహల్ కట్టారు. అక్కడా, ఇక్కడా ప్యాలెస్ లోకి వారు వెళ్లలేదు. రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఓటేసిన పాపానికి కాటేశారు. విధ్వంసం చాలా సులభం. నిర్మాణాత్మకంగా పనిచేయడం చాలా కష్టం. మొత్తం ప్రజల అవకాశాలను సర్వ నాశనం చేశారు. సంపద స ృష్టించలేని వ్యక్తులు, ప్రభుత్వ ఆదాయం పెంచలేని వ్యక్తులకు బటన్ నొక్కే అర్హత లేదు. ప్రజలకు సంక్షేమం అందించి , రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేయాలి . అదే సుస్థిర పాలన. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలుగా మనందరం ఎన్నికల మేనిఫెస్టో చెప్పాం కాబట్టి ఏం చేసినా పర్లేదు , ఇష్టానుసారంగా మాట్లాడతానంటే కుదరదు.

**వాట్సాప్ గవర్నెన్స్‌పై అనవసర రాద్ధాంతం** మనందరిపై గురుతర బాధ్యత ఉంది. నేను వ్యక్తులను విమర్శించడం లేదు. వారు అవలంభించిన సిద్ధాంతాల వల్ల ప్రజలకు మేలు జరగలేదని చెబుతున్నారు. రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేయడానికి అని నాయకులు గుర్తుంచుకోవాలి. జగన్ రెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగానే గెలిపించారు. ప్రతిపక్ష నేతగా కాదు. విలువలు లేని వారు విలువలపై మాట్లాడటం సబబు కాదు. నా అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ 60 దేశాల్లో నిరసనలు తెలిపారు. తెలంగాణలోనూ నిరసనలు జరిగాయి. వాటిని అణగదొక్కాలని చూశారు. కానీ ఏమైందో అందరం చూస్తున్నాం. ఒకప్పుడు కమ్యూనిస్టులు బలంగా ఉన్నారు. నేడు ఆదరణ కోల్పోయారు. 1995లో నేను ప్రజలను చైతన్య పరిచాను. నేడు నరేంద్రమోదీ అదే చేస్తున్నారు. నేడు ప్రజలకు సంత ృప్తి కలిగే పాలన అందిస్తున్నాను. ఏ ఆఫీసర్, ఏ కార్యకర్త తప్పు చేసినా నాదే బాధ్యత. సాంకేతికత సాయంతో ఫైల్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని నేను మంత్రులకు చెబితే వక్రీకరించి రాస్తున్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ప్రజలను మభ్య పెట్టి ఇష్టానుసారంగా పక్కదారి పట్టిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఢిల్లీ పీఠం బీజేపీదే. ప్రధాని మోడీని గజమాలతో గజమాలతో సత్కరించిన పార్టీ ఎంపీలు మంత్రులు



**న్యూఢిల్లీ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** 48 స్థానాలతో ఢిల్లీని కైవసం చేసుకున్న బీజేపీ.. 22స్థానాలకే పరిమితమైన ఆమ్ ఆద్మీ పార్టీ.. ఆమ్ ఆద్మీ పార్టీ కి బిగ్ షాక్ ఇచ్చిన ఢిల్లీ ఓటర్లు. కీలక నేతలు మాజీ సీఎం కేజ్రీవాల్, అతీశీ, మాజీ మంత్రి సిసోడియా ఓటమి పాలయ్యారు సంబరాల్లో మునిగిన కమలం నేతలు, శ్రేణులు.. ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షా.. 27 సంవత్సరాల తరువాత ఢిల్లీలో అధికారంలోకి బీజేపీ మోడీ మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు డబల్ ఇంజన్ సర్కార్ తెచ్చుకున్నారని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విజయోత్సవ సభలో ఆయన అన్నారు ఇవాళ ఢిల్లీ ప్రజల్లో కొత్త విశ్వాసం కనిపిస్తుందని ప్రధాని మోడీ అన్నారు ఢిల్లీ ప్రజలు మోడీ గ్యారెంటీని విశ్వసించారని ప్రధాని పేర్కొన్నారు అంతకుముందు ఢిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయానికి చేరుకున్న ప్రధాని మోడీకి పార్టీ నేతలు కార్యకర్తలు మంత్రులు ఘనస్వాగతం పలికారు ప్రధాని వెంట కేంద్ర మంత్రులు అమిత్ షా జె పి నడ్డ తదితరులు పాల్గొన్నారు ప్రధాని మోడీని గజమాలతో సత్కరించిన పార్టీ ఎంపీలు తదితరులు ఈ విజయం ప్రజల విజయమని మోడీ అన్నారు



## ఢిల్లీ ఎన్నికల ఫలితాలు..!!

**ఢిల్లీ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** ఢిల్లీ లో అర్విండ్ కేజ్రీవాల్ ఓడిపోవడం దేశ భద్రతకు అత్యవసరం.. 2020 ఫిబ్రవరిలో ఢిల్లీలో హిందువుల పై జరిగిన హింస అత్యంత భయానకమైనది. ఆప్ పార్టీ నాయకుల మద్దతుతో, అదేరోజు ట్రంప్ దేశంలో ఉండగా అల్లర్లు రేపారు. దేశ రాజధాని ఉండే రాష్ట్రం అర్విండ్ కేజ్రీవాల్ లాంటి ప్రమాదకర వ్యక్తి చేతుల్లో ఉండకూడదు. ఆ అల్లర్లలో మొత్తం 53 మంది ప్రాణాలు కోల్పోతే అందులో ముఖ్యంగా ఇంటెలిజెన్స్ అధికారి అంకిత్ శర్మను తీవ్రవాదులు చంపిన తీరు తెలిస్తే రక్తం మరిగిపోతుంది. 6 గంటలపాటు చిత్రహింసలు పెట్టి, శరీరంలో కత్తి పోట్లు లేని ప్రదేశమే లేకుండా పొడిచి పొడిచి చంపారు. అనంతరం డ్రైనేజీలో పడేసి శవం కూడా దొరక్కుండా ఉండేలా పన్నాగం పన్నారు కానీ తొలుత అద ృశ్యం అయ్యాడని కేసు నమోదు చేసి వెతికితే చివరికి డ్రైనేజీలో ఉన్న అంకిత్ శర్మ శవాన్ని తాళ్లు కట్టి లాగి బైటికి తీశారు. ఈ హత్య ఢిల్లీ ప్రజల వెన్నులో వణుకు పుట్టించింది. ఢిల్లీ ఎంత ప్రమాదకర పరిస్థితిలో ఉందో అనేది ప్రజలు అర్థం చేస్కున్నారు. మరణించిన అంకిత్ శర్మ తల్లి తల్లడిల్లింది తన కొడుకుని ఎంత పాశవికంగా చంపారో అనే విషయం తెలుసుకుని. ఆ తల్లి పడిన వేదన,

## పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తల్లి పెద్ద తిరణాల సందర్భంగా భారీ బందోబస్తు





### నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తల్లి పెద్ద తిరునాళ్ల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన నగర్ పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్ వి రాజశేఖర బాబు ఐపీఎస్ పెనుగంచిప్రోలు గ్రామంలోని వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం- పెద్ద తిరునాళ్లు సందర్భంగా ఈరోజు నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర బాబు ఐపీఎస్ దంపతులు అన్వాయితీ ప్రకారం అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించి దర్శనం చేసుకోవడం జరిగింది.

అనంతరం ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు పెద్ద తిరునాళ్ల సందర్భంగా పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి టెంపుల్ మరియు టెంపుల్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం ఏరియా మొత్తాన్ని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజశేఖర బాబు మాట్లాడుతూఈ నెల 11 నుంచి 15 తేదీ వరకు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఉత్సవాలను పురస్కరించుకొని నగరం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరియు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ నలుగురు ఏసీపీలు, 13 మంది ఇన్స్పెక్టర్లు, 30 మంది ఎస్ఐలతో మొత్తం 500 మంది సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి.రాజశేఖర బాబు గారితో పాటు, ఏసీపీఏ బి జి తిలక్ టెంపుల్ అధికారులు, ఇన్స్పెక్టర్లు పి వెంకటేశ్వర్లు గారు, శ్రీ డి చవాన్ గారు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ ఐఫోన్ల చోరీ కేసులో పోలీసుల పురోగతి



**విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 8 పల్లె వెలుగు** విజయవాడలో శుక్రవారం రూ. 2.50కోట్ల విలువైన ఐఫోన్లు చోరీ అయిన కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఎనికేపాడు ఐఫోన్ గోడౌన్లో గుర్తుతెలియని దుండగులు ఐఫోన్లు చోరీ చేశారు. మేనేజర్ అబ్దుల్ ఫరీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు నిందితులను ఒడిశాలో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఫోన్లు, ఓ ఎర్టిగా కారును స్వాధీనం చేసుకొని విజయవాడకు సీసీఎస్ పోలీసులు తీసుకొస్తున్నారు..

## ఎర్రచందనం కేసులో నలుగురికీ జరిమానా మరియు జైలు శిక్ష

**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 8పల్లె వెలుగు** ఎర్రచందనం కేసులో నలుగురికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు రుద్దవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్, నంద్యాల వారి ఆదేశాల మేరకు 7 వ తేది డివి పెంట సెక్షన్ సిబ్బంది తిరుపతి ఎర్రచందనం స్పెషల్ కోర్టు లో నిందితులను హాజరపరిచారన్నారు. %=ూా జూా చీశీ. 28/2022.ూ= చీశీ%. 85/2011-12, రుద్రవరం రేంజి, డివి పెంట సెక్షన్, పెద్దవంగలి బీటు ఎర్రచందనం కేసులోని ముద్దాయిలైన,రుద్రవరం మండలం ఆలమూరు గ్రామస్తులు %ూా%1. గగ్గర వెంకటరమణ, %ూా%2. పుట్టనాల నరసింహులు %ూా%3, అక్కేమ్ మద్దిలేటి %ూా%4, షేక్ హుస్సేన్ వలి. ఈ నలుగురు ముద్దాయిలకు, తిరుపతిలోని ఎర్రచందనం స్పెషల్ కోర్టు జడ్జి క్రింది కోర్టు విధించిన శిక్షను( ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయల జరిమానా ) ఖరారు చేస్తూ, వారు కోర్టుకు చేసుకున్న అప్పీల్ను కొట్టివేయడం అయినది. హానరబుల్ జిల్లా జడ్జి వారి ఆదేశాల మేరకు పైన తెలిపిన ముద్దాయిలను చిత్తూరు జిల్లా జైలుకు తరలించి రిమాండ్ చేయడమైనది.



## యువజన నాయకుడు బండి వంశీ గౌడ్, పార్టీకి చేసిన సేవలు మరవలేని

**మేడ్చల్ నియోజకవర్గం ఫిబ్రవరి పల్లె వెలుగు :** శామీర్ పేట్ మండలం బాబా గూడ గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకుడు బండి వంశీ గౌడ్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని బండి వంశీ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరమర్శించడం జరిగింది.



# కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజల చేతిలో చావు దెబ్బ తిన్నారు.





## పేదోని లెక్క యాక్షన్ చేసి, సంపాదించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జీరో. దేశంలో కాంగ్రెస్ పార్టీకి చోటులేదని హర్యానా మహారాష్ట్ర డిల్లీ ఎన్నికలు తేల్చి చెప్పాయి. డిల్లీ సూర్తితో తెలంగాణ గడ్డమీద కాషాయ జెండా ఎగరవేస్తాము. - మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్.

హైదరాబాద్ నాంపల్లి పల్లె వెలుగు ఫిబ్రవరి 08 డిల్లీ బీజేపీ విజయంపై నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.

**డిల్లీలో కేజ్రీవాల్ దుర్మార్గ పాలన** ఆ దుర్గంధం ఎలా ఉందో మొన్న ఎన్నికల ప్రచారం అప్పుడు చూసా. పేదల ఇళ్ల పక్కన మురికి చూస్తే మనం అన్నం కూడా తినం. కేజ్రీవాల్ పేదల బ్రతుకుల గురించి పట్టించుకోలేదు. ఆయన మాటలతో కాలం గడిపారు.. గెలిపించినందుకు చెంపలు వేసుకుంటున్నాం.. మళ్లీ ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయం అని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. ఢిల్లీ పేదల బ్రతుకులు మారాలంటే బీజేపీ రావాలి, మోదీ గారి, కేంద్ర ప్రభుత్వం అండతోనే ఇది సాధ్యం అని భావించారు. బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారు. పార్లమెంట్ లో ఈ ఎనిమిది నెలల ప్రొసీడింగ్స్ చూస్తే.. ప్రతిపక్షాలు అన్నీ మోడీ గారి మీద అక్కసుతో ఐక్యంగా పనిచేస్తున్నారు తప్ప దేశప్రజల కోసం, వారి సమస్యలు తీర్చడానికి నిర్మాణాత్మక పాత్ర పోషించడం లేదు. అస్తమానం దేశ ప్రతిష' దిగజార్చడం, అధికార పక్షం మీద దుమ్మెత్తి పోయడం తప్ప ప్రజల సమస్యల గురించి కొట్లాడలేదు. పార్లమెంట్ జరుగుతున్న తీరు చూసి%ూ% నాలుగు వందల సీట్లు ఇచ్చి మోదీగారికి సంపూర? మెజారిటీ ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా అని ప్రజలు అంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలప్పుడు చేసిన తప్పు మళ్లీ చేయవద్దనే హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలో బీజేపీకి ఓటు వేశారు. కేజ్రీవాల్ మాటలకు చేతలకు పొంతన లేదు. పేదలకోసం పార్టీ పెట్టామని చెప్పారు.. మఫ్లర్ చుట్టుకొని పేదోని లెక్క యాక్షన్ చేశారు. యమునా నది శుభ్రం చేస్తాం, పొల్యూషన్ లేకుండా చేస్తా, నిరుద్యోగం లేకుండా చేస్తాం, ఢిల్లీని సుందరీకరణ చేస్తాం అని చెప్పి అవి చేయలేదు కానీ ఆయన మాత్రం బాగుపడ్డాడు. సీస్మహల్ కట్టుకున్నారు. తాగునీటి సమస్య కూడా తీర్చలేదు కానీ లిక్కర్ స్కాంలో డబ్బులు సంపాదించుకొని పంజాబ్లో ఎలా గెలవాలనే చూశారు. డిల్లీ వాళ్ళని తాగుబోతులని చేసి.. ఢిల్లీని ముంచాలని చూసి.. లిక్కర్ స్కాంలో స్వయంగా సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు జైళ్లపాలయ్యారు. వారిని చూసి మేము సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చిందని ప్రజలు కసితో అందరినీ ఓడించారు.

**కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజల చేతిలో చావు దెబ్బ తిన్నారు.** కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జీరో. డిల్లీ నగరాన్ని పాలించిన పార్టీకి సున్నా సీట్లు ఇచ్చారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి చోటులేదని హర్యానా మహారాష్ట్ర డిల్లీ ఎన్నికలు తేల్చి చెప్పాయి. మోదీ గారి నాయకత్వంలోని దేశం అభివృద్ధి చెందుతుందని ఆ సత్తా ఒక్క బీజేపీకే ఉందని ప్రజలు నమ్ముతున్నారు. డిల్లీ గెలుపు అన్ని రాష్ట్రాల బీజేపీ నాయకులకు సూర్తి. ఢిల్లీలో 27 ఏళ్ళ కసితో కొట్లాడారు.. విజయం సాదించారు. తెలంగాణలో పదేళ్ల కెసిఆర్ పాలన చూసి అసహ్యంతో ఓడగొట్టారు. కెసిఆర్ మీద కోపం వల్ల గెలిచిన కాంగ్రెస్ వాలకం ప్రజలకు అర్థం అయ్యింది. అతితక్కువ కాలంలో ప్రజలచేత ఛీ కొట్టించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఢిల్లీ మహారాష్ట్ర ఫలితాలు తెలంగాణలో కూడా రిపీట్ అవుతాయి. ఇక్కడ 45 ఏళ్లుగా కార్యకర్తలు.. ఈ గడ్డ మీద కాషాయ జెండా ఎగరాలని కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. అది నెరవేరే సమయం ఆసన్నమైంది. ఎంపీ ఎన్నికల్లో 40 శాతం ఓట్లు అధికార పార్టీకి వేస్తే 35 శాతం ఓట్లు బీజేపీకి వేసి ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు. దాని ఫలితమే మూసి మీద దుర్మార్గం మీద కొట్లాడినం, లగిచర్ల మీద కొట్లాడినం, రియల్ ఎస్టేట్ మాఫియామీద కొట్లాడుతున్నాం, హైడ్రా డ్రామా అడ్డుకున్నాం. మాకిచ్చిన భాధ్యత సమున్నతంగా నెరవేరుస్తున్నాం. మోదీ గారి అండ, కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటేనే తెలంగాణ సంపూర? అభివృద్ధి సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్నా కేంద్ర ప్రభుత్వం సహకారం తప్పని పరిస్థితి వచ్చింది. రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డమీద కాషాయ జెండా ఎగరవేయడానికి డిల్లీ విజయాన్ని సూర్తిగా తీసుకుని ముందుకు పోతామని ఈ సందర్భంగా తెలియజేస్తామని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు.

## హెూటల్లు, రెస్టారెంట్లు శుచి శుభ్రత పాటించాలి- డిప్యూటీ మేయర్ ప్రపంచస్థాయి వంటకాలకు కేరాఫ్ హైదరాబాద్.



హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 08: లాలాపేట: హైదరాబాద్ నగరంలోని హెూటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు కిచెన్ గదుల్లో శుచి శుభ్రత పాటించాలనీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్రెడ్డి సూచిస్తున్నారు. ఇండియన్, తందూరి, చైనీస్, బిర్యాణి, మండి వంటకాలతో తార్నాకలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన తాజీజ్ డైన్ ఇన్ హెూటల్ను టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్రెడ్డితో కలిసి శనివారం సాయంత్రం ప్రారంభించారు. హెూటల్లోని కిచెన్ గదిని పరిశీలించారు. అహార పదార్థాల నాణ్యతపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను స్వయంగా రుచి చూసారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ విభిన్న రుచులకు కేరాఫ్ గా ఈ హైదరాబాద్ మహానగరం నిలుస్తుందన్నారు. హైదరాబాద్ బిర్యాణికి ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. వినియోగదారుల అభిరుచి మేరకు వంటకాలను తార్నాక ప్రజలకు అందుబాటులో తీసుకురావడంపై నిర్వాహకులను అభినందించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు దావూద్ అహమ్మద్ దస్తగీ. సయ్యద్ అయూబ్ ఆలీ తదితరులున్నారు.



## నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ స్ట్రీట్ లైట్ల ప్రారంభోత్సవం

**చామకూర మల్లారెడ్డి**

**మాజీ, మంత్రివర్యులు మేడ్చల్, శాసనసభ్యులు**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 08: బ్యూరో మేడ్చల్ నియోజకవర్గం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లో 8వ డివిజన్ మాజీ కార్పొరేటర్ లేతకుల మాదవి రఘుపతి రెడ్డి స్వంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ స్ట్రీట్ లైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిర్జాది గూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు హరి శంకర్, మహేష్, బోడుప్పల్ మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు





# క్రీడలు శరీర దేహ ధారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనుసరి సూర్య బొల్లెపల్లి లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం


ములుగు జిల్లా బ్యూరో -తాడ్వాయి: ఫిబ్రవరి 8 క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దేహ ధారుఢ్యానికి ఉపయోగపడతాయని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య, మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ లు అన్నారు. తాడ్వాయి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములు పట్టించుకోకుండా క్రీడా సూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమంత్రి తెలిపారు. అనంతరం అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి ప్రభాకర్ కూతురు కర? వేదన ఫంక్షన్కు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం లింగాల బంధాల గ్రామాల ఎంపిటిసి పరిధిలోని క్లస్టర్ ఇంచార్జిలను నియమించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మేడం టస్పోర్ట్ చైర్మన్ లంచ్



పటేల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వంటిది ప్రశాంత్, నాయకులు సునీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లి శ్రీ శివ రాజా హరి హర దేవస్థానానికి నూతన కమిటీ

మేడ్చల్ నియోజకవర్గం ఫిబ్రవరి పల్లె వెలుగు 08: మేడ్చల్ నియోజకవర్దగం మూడు చింతలపల్లి మండలం, గ్రామం, లో శ్రీ శివ రాజా హరి హర దేవస్థానానికి నూతన కమిటీని ఎన్నుకోబడిన తరుణం లో చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి మరియు డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,సీనియర్ నాయకులు గొన్న మహేందర్ రెడ్డి, తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మూడు చింతలపల్లి మండల్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## క్లస్టర్ పాఠశాలల ఏర్పాటులో అసమానతలు సవరించాలి-పి ఆర్ టియు



నంద్యాల పల్లె వెలుగు ప్రతినిధి, ఫిబ్రవరి నంద్యాల జిల్లా నందు నూతనంగా క్లస్టర్ పాఠశాలలు ఏర్పాటు జరుగుతున్న సందర్భంలో కొన్ని, మోడల్ స్కూల్ లను కూడా క్లస్టర్ గా ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని విరమించుకోవాలని పి ఆర్ టి యు నంద్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామ పక్కిరెడ్డి, సయ్యద్ చాంద్ భాష, మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారిని మరియు సమగ్ర శిక్ష ఏపీసి ప్రేమంత కుమార్ కోరారు. దీనివల్ల రాబోయే రోజులలో క్లస్టర్ హెడ్స్ ఎవరైతే ఉన్నారో వారు క్లస్టర్ పరిధిలోని పాఠశాలల బాధ్యతలు అన్ని చూడవలసినటువంటి అవసరం ఏర్పడుతుంది ఆ సందర్భంలో మోడల్ స్కూల్ లకు సంబంధించినటువంటి ప్రిన్సిపల్సుకు కొన్ని అధికారాలు ఇచ్చే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మోడల్ స్కూలు లో పనిచేసే ఉపాధ్యాయులకు ఎలాంటి సర్వీసు రూల్స్ లేవు. కాబట్టి ఈ మోడల్ స్కూల్ వద్ద మ్యాపింగ్ చేసిన పాఠశాల ల ఉపాధ్యాయుల యొక్క సర్వీస్ రిజిస్టర్లు కావచ్చు సర్వీస్ మేటర్ విషయంలో కొంత వివాదాలు ఏర్పడేటువంటి అవకాశం ఉంటుంది కాబట్టి భవిష్యత్ లో ఏర్పడే సమస్యలు దృష్టిలో వుంచుకొని మోడల్ స్కూల్ లో క్లస్టర్ గా ఏర్పాటు చేసినటువంటి చోట్ల అవి తీసివేసి జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలనే క్లస్టర్ గా చేయవలసిందిగా కోరుచున్నాము. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు విజయ రావు, పాణ్యం మండల అధ్యక్షుడు జి. మాధవ రెడ్డి, పి హాబీబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండ



మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 08: బ్యూరో మల్కాజిగిరి డివిజన్ లోని బాల సరస్వతి నగర్ కాలనీ కి చెందిన శరన్ ఎవెలిన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ. 2,00,000(రెండు లక్షల) రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాన్ని శనివారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీ.ఎం సంక్షేమ సహాయనిది పేదలు అనారోగ్యానికి గురైన సమయంలో వారికి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని అన్నారు.నిరుపేదల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారి సంక్షేమానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న, నీలం సతీష్, తుపాకుల జనార్ధన్, ఉపేందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మారావు వ్యాఖ్యలపై మండిపడ్డ...

### సికింద్రాబాద్ కంటేస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడమ్ సంతోష్ కుమార్.



హైదరాబాద్ పల్లె వెలుగు ఫిబ్రవరి 08: పద్మారావు వ్యాఖ్యలపై మండిపడ్డ సికింద్రాబాద్ కంటేస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడమ్ సంతోష్ కుమార్. పద్మారావు వాడిన భాష బాగాలేదు... ఎవరి బొక్కలు విరగకొడ్తావ్ ? నియోజకవర్గంలో రౌడి యిజం చేస్తున్నావా? 2001 లో కాంగ్రెస్ బి ఫార్మ్ మీద కార్పొరేటర్ గా గెలిచి ఈరోజు కాంగ్రెస్ కార్యకర్తల బొక్కలు విరగకొడ్తావా ? 2004 లో సికింద్రాబాద్ ప్రజలకు పద్మారావు ఎవరో తెలియదు.. 2004 లో కాంగ్రెస్ పార్టీ పొత్తు తోనే ఎమ్మెల్యే గా గెలిచావు... సికింద్రాబాద్ లో ఇంటి%ఇ%టికి తీసుకెళ్లి ప్రచారం చేసి పరిచయం చేసింది మా ఆడమ్ ఫ్యామిలీ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న చెక్కులను నువ్వు పంచుతున్నావు... మీ కొడుకులకు ఎం అధికారముంది అని ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటున్నారు... ఎమ్మెల్యేగా గెలిసాక 6 నెలల్లో వచ్చిన ఎంపీ ఎలక్షన్స్ లో డిపాసిట్ రాలేదు. మూడో ప్లేస్ కి పడిపోయావు... పది ఏండ్ల కాలం లో సికింద్రాబాద్ నియోజకవర్గం ఎలాంటి అభివ ృద్ధి చేయలేదు. చెక్కులు పంచుతామని మేము ఎక్కడ అడగలేదు.. ప్రోటోకాల్ విషయం లో మేము ఎలాంటి అభ్యంతరాలు తెలపడం లేదు... మైనారిటీ లకు ప్రాధాన్యత ఇస్తున్నాము, పలు నామినేటెడ్ పోస్టులు రాబోయే కాలంలో కార్పొరేటర్లుగా పోటీ చేసే అవకాశం ఇస్తాము... కాంగ్రెస్ కార్యకర్త మీద గీత పడిన మా ఆడమ్ ఫామిలీ అంటే ఎంటో చూపిస్తాము...



## శాస్త్రీయ మానవ హక్కుల సమాజ నిర్మాణం కోసం పాటుపడదాం

### వీరమల్ల రామన్న ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల్ ప్రెసిడెంట్ జాతీయ మానవ హక్కుల కమిటీ సమాజక ఉద్యమంలో భాగస్వాములు కండి.



ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 8 ( పల్లె వెలుగు) మనిషి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునే శక్తి మనిషికే ఉంది. ఆ సమస్యలకు పరిష్కారాలు కూడా సమాజంలోనే ఉన్నాయి. పరిష్కారాలు వెతికే క్రమం శాస్త్రీయంగా ఉన్నప్పుడే విజయం సాధ్యమవుతుంది. సామాజిక అంశాల విశ్లేషణ, అధ్యయనాలను శాస్త్రీయ, హేతువాద ద ృక్పథంతో చేసే ఆలోచనని ప్రజానీకంలో పెంపొందించాలన్న ఆశయంతో పని చేసే ప్రజా సామాజిక ఉద్యమకారుడు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య సార్ మానవ హక్కుల ఉద్యమ సంస్థ. స్థాపించి సుపరిచితులయ్యారు అలాగే మనం చేసే శాస్త్రీయ ఆలోచనాక్రమాన్ని ఆటంకపరిచే, అడ్డుకునే శక్తులు, ఆలోచనలు కూడా సామాజిక వ్యవస్థలో ఉన్నాయి. అలాంటి హేతు విరుద్ధ శక్తుల పట్ల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేసే కర్తవ్యం కూడా చేస్తున్నది. ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ. అని పేద ప్రజలకు చెప్పుకోవడానికి మనో ధైర్యాన్ని నింపిన ఏకైక సంస్థ అని ఎన్హెచ్ఆర్సి మండల ప్రెసిడెంట్ రామన్న అన్నారు

## ఈశ్వరుడు అనే ఒక నమ్మకంతో ముందుకు సాగి పోతున్న నంద్యాల మార్కెట్ ప్రసాద్



నంద్యాల ప్రతినిధి:- ఫిబ్రవరి 09 పల్లె వెలుగు ఈశ్వరుడు అనే ఒక నమ్మకంతో అభివ ృద్ధి లో ముందుకు సాగి పోతున్నానని మార్కెట్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన శనివారం మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ భీష్మ ఏకాదశి పురస్కరించుకుని దక్షిణ కైలాసంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి క్షేత్ర దర్శనానంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి %ు% డిప్యూటీ కలెక్టర్ టి. బాపిరెడ్డి తో గౌరవపూర్వకమైన కలయికతో మాట మంతి ఇరువురి సంభాషణలు జరిగాయన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని 13 రోజులు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి తనకు వంతుగా ఈ సంవత్సరం 25 టన్నుల కూరగాయల వితరణ విషయమై వారికి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు . అందుకు గౌరవ పూర్వకంగా మహాశివరాత్రి పర్వదినాన కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకోవాల్సిందిగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోరారు . 2006 సంవత్సరం నా మొదటి ప్రస్థానం మొదలైందని అప్పట్లో 2.50 టన్నులు కూరగాయల వితరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు దాదాపు ఇరవై టన్నులు కూరగాయల పంపిస్తామన్నారు. నా కుటుంబ పరంగా మరియు వ ృత్తిపరంగా అభివ ృద్ధికి ఈశ్వరుడు అనే ఒక నమ్మకంతో ముందుకు సాగి పోతున్నానని తెలిపారు. అందుకు ఆలయ అధికారి హర్షం వ్యక్తం చేస్తూ స్వామి అమ్మవార్ల క్యాలెండర్ తో సత్కరించారని తెలిపారు.

## గడివేముల మండలం హాస్టల్ నందు15 మంది విద్యార్థులకు పైగా ఫుడ్ పాయిజన్..



గడివేముల ప్రతినిధి :-ఫిబ్రవరి 09 పల్లె వెలుగు గడివేముల మండలంలో ఉన్నా హాస్టల్ నందు 15 మందికి విద్యార్థులకు పైగా ఫుడ్ పాజన్ అవడం జరిగిందిఈ సందరరేగా బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలుట్ల రమణ మాట్లాడుతూ స్థానిక గడివేముల మండలంలో ఉన్నటువంటి హాస్టల్లో ఉన్నా విద్యార్థులు గత ఆదివారం రాత్రి హాస్టల్లో విద్యార్థులు ఉడికి,ఉడకని అన్నం తినడం వలన 15 మంది పైగా అనారోగ్యంతో బాధపడుతున్నారు కానీ ఇంతవరకు ఉన్నత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం, అక్కడ ఉన్న హాస్టల్ వార్డెన్ గాని విద్యార్థులను పట్టించుకోవడం చాలా బాధాకరమైన విషయం ఇప్పటికైనా ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని బహుజన విద్యార్థి సంఘముగా డిమాండ్ చేస్తున్నాం.

## నంద్యాల జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మిన్నంటిన సంబరాలు..

నంద్యాల ప్రతినిధి :-ఫిబ్రవరి 09 పల్లె వెలుగు నంద్యాల జిల్లా కార్యాలయంలో, జిల్లా అధ్యక్షుడు. డాక్టర్. అభిరుచి మధు ఆదేశాల మేరకు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన సందరరేగా భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఆవరణంలో టపాసులు పేల్చి,కార్యకర్తలు, ప్రజలకు స్వీట్లు పంచి, నాయకులు సంబరాలు చేసుకున్నారు, ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు నీతి నిజాయితీకి , ప్రధానమంత్రి. శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచారని ఢిల్లీ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జాతీయ కౌన్సిల్ మెంబర్, కశెట్టి కృష?మూర్తి , కసెట్టి చంద్రశేఖర్, స్వామి రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు, ఎర్రమల బాలమణి, చింతా నాగేశ్వరరావు, నంద్యాల పట్టణ అధ్యక్షులు-1 ఇనుగూరి రమేష్ బాబు, నంద్యాల పట్టణ అధ్యక్షులు-2, సృజన్, మోహన్ రెడ్డి, రామారావు, భాషా, శివ సాయి ,తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలకు -మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 08: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి, కుమార్తె అఖిల-అక్షయ్ రెడ్డి ల వివాహం నార్సింగ్ లోని ది అడ్రస్ కన్వెన్షన్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వరదా రెడ్డి, మనవరాలు త్రిష-విశాల్ రెడ్డి ల వివాహం అంతాయిపల్లి లోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,కుటుంబ సభ్యులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి ,మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,రామాలయం ధర్మకర్తలు వలందాస్ మురళి గౌడ్ ,తూంకుంట జగదీశ్ గౌడ్ ,మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామిడి శశిధర్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్,బన్నీ ,వెంకటేశ్ ,ప్రదీప్,భానుచందర్ ,సాయి ,తదితరులు ఉన్నారు.



## బిజెపి పార్టీ ఘనవిజయం



కీసర పల్లె వెలుగు ఫిబ్రవరి 08: బ్యూరో నాగారం మున్సిపాలిటీ పరిధిలో ని రాంపల్లి చౌరస్తాలో ఢిల్లీ లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడం తో సంబరాలు చేసుకున్న నాగారం మున్సిపల్ ప్రజలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజు, వేణు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున నగర్ లో నెలకొన్న యు. ఎల్. సి. సమస్య పరిష్కారానికి కృషి- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 08: గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో దశాబ్ద కాలంగా నేను కొన్న యు. ఎల్. సి. సమస్య పరిష్కారానికి క ృషి చేస్తున్నానని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్లికార్జున నగర్ లో దశాబ్ద కాలంగా నెలకొన్న యు ఎస్ సి సమస్య పరిష్కరించాలని కోరుతూ శనివారం మల్లికార్జున చెందిన బాధితులు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున నగర్ లో నెలకొన్న యు ఎల్ సి సమస్యను పరిష్కరించాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లికార్జున నగర్ లో నెలకొన్న యూ ఎల్ సి సమస్య పరిష్కారానికి 118 జీవోలో యు ఎల్ సి సమస్యను సవరించి పరిష్కారానికి క ృషి చేద్దామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బాధితులకు తెలిపారు. అలాగే మల్కాజిగిరి సర్కిల్లో నెలకొన్న దీరకాలిక సమస్యలను ప్రణాళిక బద్ధంగా నెరవేరుస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, భైరు అనిల్, మల్లికార్జున నగర్ యు ఎల్ సి బాధితులు అచ్యుతారావు, వెంకటయ్య, గోపాల్ రెడ్డి, పసుమర్తి శేషుబాబు, వాసుదేవరావు, దత్తాత్రేయ, మల్లికార్జున కాలనీ వాస్తవ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com